వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 64 విశాఖపట్నం, 14 డిసెంబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సబ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కొరకు సంప్రదించండి.
9393949345

## ఐదేళ్లలో వాణిజ్య బ్యాంకులలో రూ.10,09,511 కోట్లు ఆవిరి

### ఆమోదించిన రిజర్వు బ్యాంకు



**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటుకు కీలక విషయాన్ని వెల్లడించారు. గత 5 ఆర్థిక సంవత్సరాల్లో భారతీయ బ్యాంకులు మొత్తం రూ.10.09 లక్షల కోట్ల విలువైన మొండి పద్దులను మాఫీ చేశాయని తెలిపారు. మాఫీ కారణంగా సంబంధిత బ్యాంకుల బ్యాలెన్స్ షీటు నుంచి నిరర్థక ఆస్తులను తొలగించినట్టు వెల్లడించారు. ఓ రాజ్యసభ ఎంపీ అడిగిన ప్రశ్నకు సీతారామన్ ఈ మేరకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు." ఆర్బీఐ మార్గదర్శకాలు, బ్యాంకుల బోర్డుల నిర్ణయాలకు అనుగుణంగా బ్యాలెన్స్ షీటు క్లియరెన్స్, పన్ను ప్రయోజనాలు, మూలధనానికి వీలుగా రెగ్యులర్ కసరత్తులో భాగంగా బ్యాంకులు ఎన్‌పీఏలను రద్దు చేశాయి. ఆర్బీఐ నుంచి అందిన సమాచారం ప్రకారం.. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు గత ఐదేళ్లలో రూ.10,09,511 కోట్ల మొత్తాన్ని మాఫీ చేశాయి" అని సీతారామన్ వెల్లడించారు.

## సరిహద్దు సైనికులకు రాజ్‌నాథ్ ప్రశంస



**న్యూఢిల్లీ:** అరుణాచల్ ప్రదేశ్‌లో చైనాతో జరిగిన తాజా ప్రతిష్టంభనపై భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటులో ప్రకటన చేశారు. ఎల్‌ఏసీ వద్ద జరిగిన ప్రతిష్టంభనలో భారత సైనికులెవరూ తీవ్రంగా గాయపడలేదని లేదా వీరమరణం పొందలేదని రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో స్పష్టం చేశారు. ఆయన మాట్లాడుతున్న ప్రతిపక్షాలు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.

డిసెంబర్ 9న తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్ట్సే ప్రాంతంలోని ఎల్‌ఏసీని ఆక్రమించడం ద్వారా పీఎల్‌ఏ వర్గం ఏకపక్షంగా యథాతథ స్థితిని మార్చడానికి ప్రయత్నించిందని తెలిపారు. అయితే, చైనా చేసిన ఈ ప్రయత్నాన్ని మన సైన్యం దృఢ సంకల్పంతో ఎదుర్కొంది. ఈ క్రమంలో తోపులాట జరిగిందన్నారు రాజ్‌నాథ్ సింగ్.

పీఎల్‌ఏ మన భూభాగంలోకి చొరబడకుండా భారత సైన్యం ధైర్యంగా అడ్డుకుంది. వారిని వారి స్థానాలకు (మిగతా 2లో)

## నేడు విజయనగరం వస్తున్న సీఎం



**విజయనగరం, (విశాఖపట్టణం):** నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం జిల్లాకు విచ్చేస్తున్నారు. ఈ క్రమంలో దాకమర్రిలోని రఘు ఇంజనీరింగ్ కళాశాలలో వివాహ వేదిక, కళాశాల ప్రాంగణానికి ఎదురుగా ఉన్న ఎన్.సి.సి. మైదానంలో హెలీప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి బుధవారం మధ్యాహ్నం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి విశాఖపట్నం, అక్కడ నుంచి హెలీక్యాప్టర్ ద్వారా నుంచి రఘు ఇంజినీరింగ్ కళాశాల ఎదురుగా ఎన్.సి.సి. మైదానంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి కాన్వాయ్ ద్వారా కళాశాల లోపల ఏర్పాటు చేస్తున్నరిసెప్షన్ వేదిక వద్దకు చేరుకుంటారు. ఈ మేరకు పోలీసు, రెవెన్యూ అధికారులు సంబంధిత ఏర్పాట్లు చేస్తున్నారు.

వీఐపీలు వేదిక వద్దకు చేరుకొనేందుకు రఘు ఇంజనీరింగ్ కళాశాల మెయిన్ గేటు నుంచి ప్రవేశం కల్పించగా, ఇతరులకు మోపాడ రోడ్డు నుంచి ప్రవేశం కల్పించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కళాశాల సమీపంలో బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం కళాశాల ప్రాంగణంలో, హెలీప్యాడ్ వద్ద (మిగతా 2లో)

## దేశవ్యాప్తంగా 'ఫ్యామిలీ డాక్టర్' విధానం ప్రవేశపెట్టాలి

**న్యూఢిల్లీ:** వైద్య ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు వీలుగా దేశవ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్స్ విధానాన్ని జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద చేపట్టాలని వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యసభలో మంగళవారం ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఆయన ఈ అంశంపై మాట్లాడారు. దేశంలో 75 శాతం వైద్య ఆరోగ్య సేవలు కేవలం పట్టణ ప్రాంతంలోనే కేంద్రీకృతం అయ్యాయి. అంటే దేశ జనాభాలో పట్టణ ప్రాంతాల్లో నివసించే 27 శాతం ప్రజలకే ఈ వైద్య సేవలు పరిమితం అయ్యాయి. గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యయప్రయాసలకు ఓర్చి వైద్య సేవల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తోంది. ఈ నేపథ్యంలో వైద్య సేవలను దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాల్సిన తక్షణ ఆవశ్యకత ఉంది. ఒకప్పటి ఫ్యామిలీ డాక్టర్స్ సంప్రదాయాన్ని ప్రవేశపెట్టడం ద్వారా వైద్య ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకురావచ్చని శ్రీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్స్ ద్వారా సాధారణ వైద్య ఆరోగ్య సేవలు గ్రామీణ ప్రాంతాల్లోని రోగులకు అందుబాటులోకి వస్తాయి. ఈ విధానంతో గ్రామీణ ప్రాంతంలో అనేక జబ్బులకు సకాలంలో చికిత్స లభిస్తుంది. ఫ్యామిలీ డాక్టర్స్ రోగులకు నేరుగా చికిత్స అందించడం లేదా మెరగైన చికిత్స కోసంస్పెషలిస్టు డాక్టర్లకు సిఫార్సు చేస్తారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం కింద గ్రామీణ



ప్రాంతాల్లో వైద్య అవసరాలను ఆరంభ దశలోనే గుర్తించే అవకాశం ఉంటుంది. దీంతో వైద్యం కోసం నకిలీ డాక్టర్లపై ఆధారపడే అవసరం తప్పుతుంది. నిక్కచ్చిగా జరిగే రోగ నిర్ధారణ పరీక్షల వలన ఆస్పత్రుల్లో చేరే అవసరం కూడా గణనీయంగా తగ్గుతుంది. అలాగే జిల్లా ఆస్పత్రులపై వత్తిడి, పని భారంతోపాటు ఖర్చు కూడా తగ్గుతుందని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టిఒక ఉదాహరణగా నిలిచిందని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. ఎంపిక చేసిన జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నదని చెప్పారు. భారతీయులందరికీ వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి వైద్య ఆరోగ్య సేవలను విస్తరించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జగనన్న కాలనీల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ .మల్లికార్జున సూచించారు. మంగళవారం ఉదయం ఆయన జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ తో కలిసి ఆనందపురం మండలంలోని జగన్నాథపురం (బాకురపాలెం ) జగనన్న కాలనీ లేఔట్ లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. జగన్నాథపురంలో 2735 మంది లబ్ధిదారులకు గాను నిర్మాణం ప్రారంభించిన 854 నిర్మాణ పనులను తనిఖీ చేసారు . నిర్మాణ పనుల పురోగతిని హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు . నిర్మాణంలో ఉన్న పిల్లర్లను పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఇంజినీర్లు నిరంతరం అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు . లబ్ధిదారులకు పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. నగదు చెల్లింపులు ఎప్పటికప్పుడు చేయాలని సూచించారు . ఇసుక ,సిమెంట్ , ఐరన్ నిర్మాణ సామాగ్రి స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు . స్థానిక తహసీల్దార్ , హౌసింగ్, సచివాలయ ఇంజనీర్లకు పలు సూచనలు చేసారు . క్షేత్ర స్థాయిలోనే హౌసింగ్ డేటా పనులు చేయుటకు సచివాలయ పరిధిలో ఒక లాప్టాప్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

అనంతరం ఆయన ఆనందపురం మండలం , పాలవలస గ్రామంలో రెండవ విడత ప్రారంభించిన జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రి సర్వే) లో భాగంగా జరుగుతున్న సర్వే పనులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి శ్రీనివాసరావు , ఈఈ సత్యనారాయణ , డిఈ లు విజయలక్ష్మి , నీరజ ఏఈలు లోకనాథం , సూర్యప్రకాష్ , స్థానిక తహశీల్దార్ , ఎంపిడిఒ , వార్డ్ ఎమినిటీస్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సికింద్రాబాద్ స్టేషన్ అభివృద్ధి



**పీఆర్వో, సికింద్రాబాద్ రైల్వే :** ప్రపంచ స్థాయి సౌకర్యాలతో రైల్వేస్టేషన్లను ఆధునీకరించాలని రైల్వే మంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి కాంట్రాక్టును గిరిధారీలాల్ కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అక్టోబర్ 2022లో అప్పగించారు. 36 నెలల్లో అనగా 2025 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో రూ. 699 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును ఈపీసీ విధానంలో అప్పగించారు.

నిర్దేశిత కాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ఐఐటీ ఢిల్లీ విద్యా సంస్థను ఈ ప్రాజెక్టును ప్రూఫ్ కన్సల్టెంట్‌గా నియమించారు. భౌగోళికపరమైన సర్వే నిర్వహించి ఇంజనీరింగ్ విభాగంలో ప్రాథమిక అంచనాలు తయారు చేస్తున్నారు. త్రీడీ ప్లాట్ సృష్టించి తద్వారా భవన నిర్మాణం, స్కై కాంకోర్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

## రాష్ట్రంలో వర్షాలకు వరదలకు దెబ్బతిన్న పంటల పరిహారంపై చర్చించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్లో భారీ వర్షాలు , వరదల కారణంగా ఎనిమిది లక్షల హెక్టార్లలో విస్తరించిన వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఏదైనా పరిహారం ఆర్థిక సాయం అందించిందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి పార్లమెంటులో సంబంధిత శాఖ మంత్రిని అడిగారు. దేశవ్యాప్తంగా వాతావరణంలో మార్పులను తగ్గించడంలో సహాయపడే పంటల విధానాలను మార్చడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటనీ ప్రశ్నించారు.దీనికి

వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ శాఖ మంత్రి

కృషి ఏవం కిసాన్ కళ్యాణ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో అవసరమైన సహాయక చర్యలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా బాధ్యత వహిస్తుంది అని. సహాయ చర్యలు చేపట్టడానికి, రాష్ట్ర ప్రభుత్వం వద్ద రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి రూపంలో నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. తీవ్రమైన ప్రకృతి వైపరీత్యాల కోసం జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి నుండి ఎస్ డి ఆర్ ఎఫ్ కంటే ఎక్కువ అదనపు ఆర్థిక సహాయం (మిగతా 2లో)

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమోనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013128088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

(మొదటి పేజీ తరువాయిలు)

## సరిహద్దు సైనికులకు రాజ్‌నాథ్ ప్రశంస

ఉపసంహరించుకునేలా చేసింది. ఈ ఎదురుకాల్పుల్లో ఇరువైపులా కొందరు సైనికులు గాయపడ్డారు. మన సైనికులు ఎవరూ చనిపోలేదని, ఎవరూ తీవ్రంగా గాయపడలేదని ఈ సభకు తెలియజేయాలనుకుంటున్నాను. భారత సైనిక కమాండర్ల సకాలంలో జోక్యం చేసుకోవడంతో పీఎల్‌ఏ దళాలు తిరిగి తమ స్థానాలకు వెళ్లిపోయాయని రాజ్ నాథ్ సింగ్ పార్లమెంటులో వెల్లడించారు.

## నేడు విజయనగరం వస్తున్న సీఎం

జరుగుతున్న ఏర్పాట్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, సీపీ సీహెచ్ శ్రీకాంత్ పర్యవేక్షించారు. అధికారులకు, సిబ్బందికి ఏర్పాట్లకు సంబంధించిన సూచనలు చేశారు.

## రాష్ట్రంలో వర్షాలకు వరదలకు దెబ్బతిన్న పంటల పరిహారంపై చర్చించిన ఎంపీ సత్యవతి

పరిగణించబడుతుంది మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి స్వీకరించిన మెమోరాండం ఆధారంగా, ఏర్పాటు చేసిన విధానాలకు అనుగుణంగా ఆమోదించబడుతుందనీ తెలిపారు ఇంటర్-మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ సందర్శన ఆధారంగా ఒక అంచనా. ఆర్థిక సహాయం అనేది వ్యవసాయ ఇన్‌పుట్ సబ్సిడీని ఒక భాగంగా కలిగి ఉంటుందనీ, ఇది 33% అంతకంటే ఎక్కువ పంట నష్టం కలిగిన ప్రభావిత ప్రాంతం కోసం లెక్కించబడుతుందనీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూ. 2022-23లో ఎస్ డి ఆర్ ఎఫ్ కింద 1252.80 కోట్లు (కేంద్ర వాటాగా రూ.940.00 కోట్లు & రాష్ట్ర వాటాగా రూ. 312.80 కోట్లు). ఎస్ డి ఆర్ ఎఫ్ మొదటి విడత సెంట్రల్ వాటా రూ. 470.00 కోట్లు రాష్ట్రానికి విడుదల చేసిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన మెమోరాండం ప్రకారం, భారీ వర్షపాతం వల్ల 33% అంతకంటే ఎక్కువ పంట నష్టం కలిగిన ప్రభావిత ప్రాంతం 6928.13 హెక్టార్లు. అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా ఇంటర్-మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ ఏర్పాటు చేయబడిందన్నారు..

## శ్రీశ్రీశ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీ స్వామి వారి కొత్త గోశాల కృష్ణాపురం నందు మంగళవారం ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది ఈ సమావేశం చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు అధ్యక్షతన ఆలయ కార్య నిర్వహణ అధికారి త్రినాథ్ రావు వారి ఆధ్వర్యంలో ధర్మకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో 38 అంశాలు ప్రతిపాదించగా మూడు అంశాలు తప్ప మిగతావన్నీ ఆమోదించడం జరిగింది సమావేశమునకు సువ్వాడ శ్రీదేవి పంచాడ పద్మ సాయినిర్మల రాజేశ్వరి రామలక్ష్మి శ్రీదేవి వర్మ రాధా సంపంగి శ్రీనివాసరావు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు దొడ్డి రమణ గంటల శ్రీనుబాబు దినేష్ రాజు సతీష్ కూరాకుల నాగేశ్వరరావు ప్రత్యేక ఆహ్వానితులు నరసింహమూర్తి చందు యాదవ్ శేషారత్నం ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు రాంబాబు ఏఈఓ లు రమణమూర్తి వై. శ్రీనివాసరావు జంగం శ్రీనివాస్ నరసింహ రాజు పర్యవేక్షకులు సంబంధిత అంశాలకు సంబంధించిన అధికారులు అందరూ పాల్గొన్నారు.

## టెక్ కంపెనీలు ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడంపై దృష్టి సారించాయి.: సుందర్ పిచాయ్




కాలిఫోర్నియా: మాంద్యం భయాలు వెంటాడుతున్న నేపథ్యంలో టెక్ కంపెనీలు ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడంపై దృష్టి సారించాయి. ఇందులో భాగంగా ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను ప్రారంభించాయి. ఇప్పటికే ట్విటర్, మెటా, అమెజాన్ వంటి దిగ్గజ సంస్థలు ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించాయి. కొద్దిరోజులు క్రితం గూగుల్ సైతం పదివేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు వార్తలు వెలువడ్డాయి. దీనిపై ఆందోళనలో ఉన్న ఉద్యోగులు కంపెనీ సీఈవో సుందర్ పిచాయ్ వద్ద లేఆఫ్‌లపై స్పష్టత ఇవ్వాలని కోరగా భవిష్యత్తును ఊహించడం కష్టమని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం.

కంపెనీ ఇటీవల నిర్వహించిన సమావేశంలో పలువురు ఉద్యోగులు లేఆఫ్‌ల గురించి పిచాయ్‌ను ప్రశ్నించగా ఆయన వారికి భరోసా ఇవ్వలేదట. "భవిష్యత్తును అంచనా వేయడం చాలా కష్టం. నేను నిజాయితీగా మీ ముందు కూర్చుని భరోసా ఇవ్వలేను. క్రమశిక్షణతో కూడిన ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోక తప్పడంలేదు. రాబోయే ముప్పును ఎదుర్కొనేందుకు సరైన ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. దానిపైనే దృష్టి సారించి, మనవంతు ప్రయత్నం చేయాలి భావిస్తున్నాను" అని వ్యాఖ్యానించినట్లు ది ఇన్ఫర్మేషన్ అనే అమెరికన్ వార్తా సంస్థ పేర్కొంది.

ఉద్యోగుల తొలగింపుపై ఇప్పటి వరకు గూగుల్ ఎలాంటి అధికారిక ప్రకటనా చేయలేదు. రాబోయే రోజుల్లో గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ మొత్తం ఉద్యోగుల్లో ఆరు శాతం మందిని తొలగించనుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కంపెనీ అంచనాలకు అనుగుణంగా పనిచేయని ఉద్యోగుల జాబితాను సిద్ధం చేయాలని పలు విభాగాల మేనేజర్లను కోరినట్లు సమాచారం. పనితీరు సరిగాలేని ఉద్యోగులను గుర్తించేందుకు గూగుల్ కొత్త మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను పరిచయం చేసినట్లు తెలుస్తోంది. ఆ నివేదికల ఆధారంగా కొత్త సంవత్సరంలో తొలగింపులు ఉంటాయని వార్తలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఆల్ఫాబెట్‌లో సుమారు 1,87,000 మంది పనిచేస్తున్నారు. ఈ ఏడాది నాలుగో త్రైమాసికంలో రిక్రూట్‌మెంట్ ప్రక్రియను నెమ్మదించనున్నట్లు కంపెనీ ఇటీవల ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుందర్ పిచాయ్ వ్యాఖ్యలు ఉద్యోగుల తొలగింపునకు మరింత బలం చేకూరుస్తున్నాయి.

ఇటీవల ట్విటర్‌ను కొనుగోలు చేసిన తర్వాత మస్క్ కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. గత నెలలోనే సగానికి పైగా ఉద్యోగుల్ని ఎలాన్ మస్క్ తొలగించారు. మరోవైపు ఆయన జారీ చేసిన అల్టిమేటంతో దాదాపు మరో 1200 మంది రాజీనామా చేశారు.

# ఆపద మిత్రల శిక్షణలో మనమే నెం.1



విజయనగరం: ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, ఇతర విపత్తులను ధైర్యంగా ఎదుర్కొనేందుకు, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఆసక్తి కలిగిన, అర్హత కలిగిన ఆపద మిత్రలకు అందిస్తున్న శిక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచామని ఎస్.ఐ.ఆర్.డి. (స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్) డైరక్టర్ జె. మురళి పేర్కొన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆపద మిత్రలందరూ ప్రశంసనీయమైన సేవలందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇతరులు ప్రాణాలను కాపాడాలంటే ముందుగా ఆపద మిత్రలు మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విజయనగరం యూత్ హాస్టల్, మహిళా ప్రాంగణం వేదికగా జరుగుతున్న ఆపద మిత్రల శిక్షణ శిబిరాలను మంగళవారం ఆయన సందర్శించారు. శిక్షణలు జరుగుతున్న తీరును, నేర్పిస్తున్న అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన ఆపద మిత్రలతో ముఖాముఖి నిర్వహించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలపై, సేవలపై వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు.

సమాజంలో భాగస్వామ్యం అయిన మనమందరం ప్రాథమిక బాధ్యతలను నిర్వర్తిస్తూ ఇతరులకు సేవ చేయాలని హితవు పలికారు. శిక్షణ నిపుణులు బోధిస్తున్న అంశాలపై క్షుణ్ణంగా అవగాహన ఏర్పరచుకోవాలని చెప్పారు. ఆపద వచ్చిన సమయంలో తక్షణమే స్పందించాలని సూచించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు భయపడకుండా సమర్థంగా ఎదుర్కోవాలంటే ఆపద మిత్రలు ప్రధానంగా మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. దానికి ధ్యానమొక్కటే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. ఆయన జిల్లాలో పని చేస్తున్నప్పుడు పలువురు మహిళలు రక్త హీనత కారణంగా మృత్యువాత పడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. రక్త దానం చేయాలని, ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆపద మిత్రలకు చెప్పారు.

### రూ.5 లక్షల ప్రమాద భీమా

ఎవరికి ఎలాంటి ఆపదొచ్చినా స్పందించే మనస్తత్వం కలిగిన ఆపద మిత్రలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఆపద మిత్రలకు రూ.5 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ద్వారా అందే ఇతర సహాయం గురించి ఆయన వివరించారు.

సదస్సుల్లో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ మోహన్, జడ్పీ సీఈవో అశోక్ కుమార్, డిప్యూటీ సీఈవో రాజ్ కుమార్, పార్వతీపురం, విజయనగరం జిల్లాల డీపీవోలు, డీఆర్డీఏ అధికారులు, ఇతర విభాగా అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ... ముగ్గురికి గాయాలు

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. బెన్నవరం పంచాయతీ అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సలభం నాగం నాయుడు ద్విచక్ర వాహనాన్ని సప్పర్ల గ్రామానికి చెందిన ఇరువురు యువకులు ద్విచక్ర వాహనంపై వస్తూ బలంగా ఢీకొట్టడంతో మరో ద్విచక్ర వాహనంపై ఉన్న నాగం నాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను హుటాహుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు వైద్యులు ప్రాథమిక చికిత్సను అందించారు. పరిస్థితి



విషమంగా ఉన్న నాగం నాయుడును మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు.

వైద్యులు, సిబ్బందిపై ఎంపీపీ ఆగ్రహం :- ద్విచక్ర వాహనాల ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న నాగం నాయుడును చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి తన సహచర ఎంపీటీసీ సభ్యులు, తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి, మండల కో అప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలి లతో కలసి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రాణాపాయ స్థితిలో నాగం నాయుడు కొట్టుమిట్టాడుతున్నప్పటికీ హుటాహుటిన మైదాన ప్రాంతానికి తరలించేందుకు చర్యలు చేపట్టకుండా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, క్షతగాత్రున్ని ఆసుపత్రికి తీసుకువచ్చి గంటకు పైగా అవుతున్నప్పటికీ మెరుగైన వైద్యం కోసం తరలించడంలో ఆసుపత్రి సిబ్బంది జాప్యం చేస్తున్నారని తన దృష్టికి తీసుకురావడంతో ఆసుపత్రి సిబ్బంది తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బయటపడ్డ బిజెపి ద్రోహం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యంకాదని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో బిజెపి ప్రభుత్వ అసలునైజం బయటపడిరదని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ పేర్కొంది. రాష్ట్రానికి బిజెపి చేస్తున్న ద్రోహం బట్టబయల్కెంది. రాష్ట్ర పునర్విభజన చట్టం నిబంధనలు అమలుచేసి, నిధులు కేటాయించాల్సిన కేంద్ర ప్రభుత్వం, అందుకుభిన్నంగా హోదా సాధ్యంకాదని పార్లమెంట్‌లో ప్రకటించి ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల తనకున్న అక్కసును వెల్లగక్కింది. పోలవరం ప్రాజెక్టు ఇప్పట్లో పూర్తికాదని చెప్పడంతో నిధులు ఇవ్వబోమని తేల్చిచెప్పినట్లయింది. కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు



అన్యాయం జరుగుతుంది. పోలవరం పూర్తికాకపోతే ఉత్తరాంధ్ర ప్రజలకు సాగునీటిని అందించే ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి విఘాతం కలగనుంది. పోలవరం ఎడమకాలువ పనులు పూర్తికాకుండా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటి లభ్యత వుండదు. 8 లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం లభించదు. విశాఖకు రైల్వేజోన్, వెనుకబడిన జిల్లాకు ప్యాకేజీ, జాతీయ విద్యా సంస్థలకు నిధులు మంజూరు వంటివేవీ కేంద్ర ప్రభుత్వం చెపట్టలేదు. పునర్విభజన చట్టంలో పేర్కొన్న వాటిని అమలుచేయకుండా, ప్రత్యేకహోదా ఇవ్వబోమని చెప్పడం దుర్మార్గం.

ఒకవైపు హోదా ఇవ్వకుండా, మరోవైపు స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు కేంద్రం మొండిగా ముందుకు వెలుతోంది. ప్రత్యేకహోదా ఇవ్వబోమని కేంద్ర ప్రభుత్వ ప్రకటనపై రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసం ఉమ్మడి పోరాటాలకు ముందుకు రావాలి. ఆంధ్రప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్రోహం చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినాలేదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇతర పార్టీలను కలుపుకొని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కేంద్ర బిజెపిపై పోరాటానికి సిద్ధంకావాలని సిపిఎం కోరుతోంది.

# విలువల వ్యవస్థ నిర్మాణంలో పూర్వవిద్యార్థులు భాగం కావాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విలువల వ్యవస్థ నిర్మాణంలో పూర్వవిద్యార్థులు భాగం కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి విలువలను సంపదగా అందించాల్సిన అవసరం ఉందని, ఈ బాధ్యతను పూర్వవిద్యార్థులు స్వీకరించాలని సూచించారు. క్రమశిక్షణను విశ్వవిద్యాలయంలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఉన్నత స్థానాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞానాన్ని, వృత్తిపరమైన అనుభవాన్ని ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థులకు అందించాలని ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రోత్సాహంతో విద్యార్థులను ఉపాధిని పొందే స్థాయి నుంచి ఉపాధిని కల్పన చేసే దిశగా నడిపించడానికి స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలను నెలకొల్పడం జరుగుతోందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థులు నిర్మిస్తున్న నూతన హాస్టల్ భవనాన్ని 2023 ఏప్రియల్‌లో ప్రారంభించడం జరుగుతుందన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు భాగం కావాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రస్తుతం 14 బ్రాంచిలతో 7వేల మందికిపైగా విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను అభ్యశిస్తున్నారన్నారు. పూర్వవిద్యార్థులు తాము చదువుకున్న కళాశాలకు అందిస్తున్న సహకారం నిరుపమానమన్నారు. కార్యక్రమంలో బిందు మోహన్, టి.హనుమంత రావు, డి.రఘునాథ రెడ్డి, బి.బ్రాహ్మణయ్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు జి.తిరుమల రావు, కార్యదర్శి పి.మల్లికార్జున రావు, కోశాధికారి ఏ.ఆర్ నౌషద్ తదిరతులు పాల్గొన్నారు.

**పంచాంగం**

బుధవారం 14-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
మార్గశిర మాసం

తిథి : బ. పంచమి రా. 09.19
నక్షత్రం : ఆశ్లేష రా. 02.31
వర్జ్యం : మ. 01.56 ల 03.43




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# మిస్డ్‌కాల్‌తో 50 లక్షలు కొట్టేశారు

ఓటీపీ అవసరం లేకుండా మిస్డ్‌కాల్స్ ద్వారా ఓ వ్యక్తి ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు లక్షల రూపాయల నగదును కొట్టేశారు. ఇటీవలి కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల్లో ఇది కొత్త తరహా మోసం అని పోలీసులు చెబుతున్నారు.ఢిల్లీ: సైబర్ నేరాల తీరు రోజురోజుకీ మారిపోతోంది. బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు, పోలీసులు సైబర్ మోసాలపై ప్రజలను హెచ్చరిస్తున్నప్పటికీ.. అవగాహన లోపంతో కొందరు నష్టపోతున్నారు. అందుకే ఎస్సెమ్మెస్/మెయిల్ ద్వారా వచ్చే వెబ్ లింక్‌లను క్లిక్ చేయడం, ఓటీపీని ఇతరులకు షేర్ చేయడం వంటివి చేయొద్దని సూచిస్తున్నారు. ఇటీవలి కాలంలో జరుగుతున్న మోసాల తీరు వీటికి భిన్నంగా ఉంది. కొద్దిరోజుల క్రితం ఫోన్ హ్యాక్ చేసి ఓ వ్యాపారి ఖాతా ఖాళీ చేసిన సైబర్ నేరగాళ్లు.. తాజాగా ఓటీపీ అవసరం లేకుండా మిస్డ్‌కాల్‌తో ఓ వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి లక్షల రూపాయల నగదు కొట్టేశారు.

దక్షిణ దిల్లీకి చెందిన ఓ వ్యక్తి సెక్యూరిటీ సర్వీస్ సంస్థను నిర్వహిస్తున్నాడు. కొద్దిరోజుల క్రితం సదరు వ్యక్తి ఫోన్‌కు రాత్రి 7 గంటల నుంచి 8:45 గంటల మధ్యలో పలుమార్లు మిస్డ్‌కాల్స్ వచ్చాయి. దీంతో వాటిలో కొన్ని కాల్స్‌ను లిఫ్ట్ చేయగా అవతలి నుంచి ఎవరు మాట్లాడకపోవడంతో, తర్వాత వచ్చిన వాటి గురించి పట్టించుకోలేదు. కొద్ది సమయం తర్వాత బాధితుడి ఫోన్‌కు ఆర్‌టీజీఎస్ ద్వారా నగదు బదిలీ అయినట్లు మెసేజ్ రావడంతో పోలీసులను ఆశ్రయించాడు. మొత్తంగా రూ.50 లక్షలు బాధితుడి ఖాతా నుంచి బదిలీ అయినట్లు గుర్తించారు.

బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఈ మోసానికి పాల్పడింది ఝార?ండ్ జాంతారా ప్రాంతానికి చెందిన సైబర్ నేరగాళ్లుగా అనుమానిస్తున్నారు. స్విమ్ స్వాప్ ద్వారా బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి నగదు కొట్టేసినట్లు తెలిపారు. బ్లాంక్ లేదా మిస్డ్‌కాల్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు ఆర్‌టీజీఎస్‌కు చెందిన ఓటీపీను యాక్టివేట్ చేసి, ఐవీఆర్ కాల్స్ ద్వారా వాటిని పొందుతారు. ఝార?ండ్‌లో జాంతారా ప్రాంతానికి చెందిన సైబర్ నేరగాళ్లు ఎక్కువగా ఈ తరహా మోసాలకు పాల్పడుతుంటారని పోలీసులు తెలిపారు.

# తండ్రిని హత్యచేసి.. 32 ముక్కలుగా నరికి

నిత్యం తాగుతూ తనను దుర్భాషలాడుతోన్నాడన్న ఆగ్రహంతో ఓ యువకుడు తన తండ్రిని హతమార్చాడు. ఆపై మృతదేహాన్ని 32 ముక్కలుగా నరికి, బోరుబావిలో పారేశాడు.బెంగళూరు: కర్ణాటక(%ఖుతీఅఖుఎఖు%)లో దారుణం వెలుగుచూసింది. దిల్లీలో శ్రద్ధా వాకర్ ఘటన తరహాలో ఇక్కడి బాగల్‌కోట్(%ఢీుష్రుఖ్రీనెౌ%)లో ఓ యువకుడు.. తన తండ్రిని హత్య చేసి, మృతదేహాన్ని 32 ముక్కలుగా నరికాడు. అనంతరం.. వాటిని ఓ బోరు బావిలో పారేశాడు. పోలీసుల వివరాల ప్రకారం.. స్థానికంగా విఠల(20) అనే యువకుడు తన తండ్రి పరశురామ్(53)తో కలిసి ఉండేవాడు. అతడి తల్లి, సోదరుడు వేరుగా నివాసం ఉంటున్నారు. అయితే.. పరశురామ్ రోజూ మద్యం తాగి వచ్చి.. విఠలను దుర్భాషలాడేవాడు.

ఈ క్రమంలోనే డిసెంబరు 6న ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. వేధింపులు తాళలేక కుమారుడు ఆగ్రహంతో ఇనుప రాడ్డుతో తండ్రిపై దాడి చేసి హతమార్చాడు. అనంతరం మృతదేహాన్ని 32 ముక్కలుగా నరికి.. సొంత పొలంలోని బోరు బావిలో పారేశాడు. పరశురామ్ అదృశ్యంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. ఈ మేరకు దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం బయటపడింది. దీంతో పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. మృతుడి శరీర భాగాలను జేసీబీ సాయంతో వెలికితీశారు.

# పది పడకల ఆసుపత్రి ప్రారంభించిన ఆరోగ్య శాఖ మంత్రి



గాజువాక, (విశాఖ సమాచారమ్): తుంగ్లాం గ్రామంలో వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం 10 పడకల ఆసుపత్రి ప్రారంబించిన వై.వి సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని ల చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని, తో పాటు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, పంచకర్ల రమేష్ బాబు, నగర మేయర్ హరి వెంకట్ కుమారి, కలెక్టర్, , ప్రభుత్వ విప్పు కర్ణం ధర్మశ్రీ,. గాజువాక నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మరియు వార్డు కార్పొరేటర్లు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో జరిగిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ సిపి పార్టీ హయాములో మూడున్నర సంవత్సరాలులో గాజువాక నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిపై శ్వేత పత్ర విడుదల చేసి వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ సభ్యులు పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు . జీవీఎంసీ 65వ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బీసీ రోడ్డు కాకతీయ ఐటిఐ వాడాలి సమీపంలో ఇంటింటికి వెళ్లి ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా మాజీ గాజువాక తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ 680 రోజులు పైగా స్టీల్ ప్లాంట్ కార్మికులు మరియు నిర్వాసితులు నిరసన కార్యక్రమం చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వ స్పందించట్లేదు అని గాజువాక భూ సమస్యలను వాటిపై ఉన్న చిన్న చిన్న ఆంక్షలను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని ,కోట్ల రూపాయల ప్రజాధనంతో 86 సర్వేనెంబర్ వద్ద పేద ప్రజలకు టిట్కో ఇల్లు నిర్మించిన లబ్ధిదారులకు అందజేయడంలో తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తూ పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని. గంగవరం మరియు దిబ్బపాలెం మత్స్యకారుల . ఇచ్చిన హామీలు కానీ ,టోల్ గేట్ ఎత్తివేత, ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం, ప్రధానమైన హామీలు మూడేళ్ల వైసిపి పాలనలో పరిష్కారం కాలేదని మండి పడ్డారు. ఈ కార్యక్రమానికి 65వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రట్టి వాసు గాజువాక నియోజవర్గ సామాన్య కర్త ప్రసాదుల శ్రీనివాస్. రాష్ట్ర పార్టీ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు. 65 వ వార్డు తెలుగుదేశం పార్టీ. అధ్యక్షులు రట్టి వాసు. ప్రధాన కార్యదర్శి కర్రి కృష్ణ. జిల్లా పార్టీ కార్యదర్శి సింగూర్ అనంతు. గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిరి శివప్రసాద్ ప్రధాన కార్యదర్శి పోతున వెంకటేశ్వరరావు గాజువాక నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బలగా బాలు నాయుడు గాజువాక నియోజకవర్గం మహిళ అధ్యక్షులు సుజాత సమ్మిడి ఉమా. రట్టి జయ కాక స్వరూప రాణి. స్వర్ణపుడి రాంబాయి 75 వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు . గాజువాక నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు. జిల్లా పార్టీ కార్యదర్శి డివి జగదీష్. తెలుగుయువత శుక్ల కమేష్ రట్టి సంతోష్, విజయ్, ఉష, శాంతి,పార్వతి, మొయ్యి లక్ష్మి, మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చిరకాల ఆకాంక్ష జంజావతి ప్రాజెక్ట్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా రైతులు చిరకాల కోరిక జంజావతి ప్రాజెక్ట్ అని ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.పార్వతీపురం క్యాంపు కార్యలయం లో రైతులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జంఝావతి అధికారులు తో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల శాఖా మాత్యులను కలిసి వారి తో ప్రాజెక్ట్ విషయం మీద జరిగిన చర్చలు తెలియజేస్తూ ప్రాజెక్ట్ ఎగువ కాలువ ద్వారా నీరు అందించడానికి వున్నా అవకాశాలు అడ్డంకులు సమగ్రంగా చర్చించుట జరిగింది.ప్రస్తుతం జంజావతి ప్రాజెక్ట్ పనులను దంగభద్ర గ్రామం వద్ద మన ప్రభుత్వం చొరవతో 5 కోట్ల రూపాయలు శాంక్షన్ లభించి పనులు జరుగుతున్న యని వివరిస్తూ మిగిలిన పనులు ఆర్ కె ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇంకనూ చేయవలసిన ఉన్నటువంటి వాటర్ డిస్ట్రిబ్యూషన్ కొరకు చేపట్టినటువంటి 14.94 కిలోమీటర్లు పూర్తి అయ్యాయని ప్రస్తుతం 23 శాతం ,పనులు జరిగాయని తెలియజేసారు పనులు పురోగతి ని విజయవాడ లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇంజనీర్ ఇన్ చీఫ్ సతీష్ కుమార్ గారికి ఫోన్ ద్వారా మాట్లాడి తదుపరి ఈ పనుల పూర్తి చేయుటకు తగిన చొరవ తీసుకోవలని కోరుతూ ప్రాజెక్ట్ పూర్తి జరిగితే కొన్ని వందల మంది రైతులకు మరియు కొన్ని వేల ఏకరాల భూమి సాగులోకి వచ్చి ఈ ప్రాంత రైతుల జీవనాధారమైన వ్యవసాయం చేసుకొని వారు సంతోషముగా జీవించడానికి అవకాశం ఉంటుంది అని తెలియజేసారు మరియు జంఝావతి అధికారులు తో మాట్లాడుతూ విజయవాడ లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళటానికి మిగిలిన పనులు తో పూర్తిస్థాయి రిపోర్ట్ ను అందజేయవల్సిందిగా కోరడమైనదిఈ కార్యక్రమంలో విజయవాడ నుండి పాల్గొన్న సురేష్ కుమార్ ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ వారికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ , కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీశ్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు కృష్ణపల్లి సర్పంచ్ బోను రామి నాయుడు పెదబొండపల్లి గ్రామానికి చెందిన కొప్పుల వెలమ రాష్ట్ర నాయకులు, పార్వతీపురం మన్యం జిల్లా కొప్పుల వెలమ అధ్యక్షులు మండలి పకీరునాయుడు, చుక్క లక్ష్మి నాయుడు మరియు నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు మరియు రైతు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 16 పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం అని కోరుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు కురుపాం నియోజకవర్గంలో గల గ్రామాల్లో పర్యటన చేశారు.వివిధ గ్రామాల్లో ధాన్యం రాశులు పరిశీలించారు అందులో భాగంగా జియమ్మ వలస మండలం వెంకటరాజపురం గ్రామంలోని రైతుతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడు ఆయన వద్ద విన్నవించుకున్నారు. ఈ ప్రాంతంలో ఏనుగులు నిరంతరములను తిరుగుతుండడంతో ఏ సమయంలో వచ్చి ధాన్యం రాశులను నష్టపెడతాయో తెలియని అయోమయం ఆందోళనలో రైతులు ఉన్నారని కనుక తక్షణమే కళ్ళల్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఆవేదన వ్యక్తం చేసితెలిపారు. ప్రధానంగా లోడు జరిగిన తర్వాత ట్రాక్ షీట్ వచ్చినప్పుడు ఎక్కడో దూరన మిల్లులకు పంపించడం వల్ల ప్రభుత్వం ఇచ్చే రవాణాచార్జి చాలదని తరలించలేమని వాహనదారులు నిరాకరిస్తున్నారు. దీంతో రైతులు తప్పని పరిస్థితుల్లో తమ ధాన్యం ఏమవుతాయో తెలియక అయామయంలో ప్రైవేటుగా కూడా డబ్బులు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. ఉదాహరణకు సీతానగరం మండలం నిడగల్లు గ్రామానికి సంబంధించిన రైతుల ధాన్యాన్ని ఆన్లైన్ చేయగా భామిని మండలంలో రైస్ మిల్లులకు తీసుకువెళ్లాలని ట్రాక్ షీట్ రాగా ప్రభుత్వం ఇచ్చే రవాణా చార్జీ చాలదని వాహనదారులు నిరాకరిస్తున్నారు. అంతంత దూరం పంపించడం సమంజసం కాదని దగ్గర్లో ఉన్న మిల్లులకి ధాన్యాన్ని పంపించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఏ నెల 16 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో ప్రస్తావన చేస్తామని చెప్పారు. అంతేకాదు అనధికారికంగా 80 కేజీల బస్తా దగ్గర నాలుగు కేజీలు అదనంగా తూస్తున్నారని ఆ విధంగా కూడా రైతుకి భారం పడుతుందని ఒకవైపు రవాణాచార్జి రెండోవైపు తోకంలో ఆదనపు కేజీలు వల్ల రైతుకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ఈ దోపిడీని వ్యతిరేకిస్తూ ఈనెల 16వ తేదీన జరుగు ధర్నాలో రైతులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జి సూరయ్య బంటు శ్రీనివాసరావు,కర్రీ జోగేష్, గుంప స్వామి నాయుడు,మర్రపు ధనుంజయనాయుడు, తదితరులు ఉన్నారు.

## 10 వ వార్డులో వైసిపి కార్యకర్తల సమావేశం

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పదో వార్డులో కార్యకర్తలు నాయకుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, మాజీ కార్పొరేటర్ వార్డ్ వైకాపా ఇంచార్జ్ జగ్గు పల్లి అప్పలరాజు, పాల్గొన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలతో పార్టీ అభివృద్ధికి అందరూ అహర్నిషలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రామన్న పాత్రుడు, కంటుబోతు తులసీ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగు చలనచిత్ర కథానాయకుడువిక్టరీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ నిర్వాక సభ్యుడు రాయి వెంకట రమణ ఆధ్వర్యంలో మునగపాక మండలం ఓంపోలు ప్రాథమిక పాఠశాల లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు,అనకాపల్లి వెంకటేష్ ఫాన్స్ వెలగా జగదీష్ పుస్తకాలు,కంపాస్ బాక్స్ లు,బిస్కెట్లు, స్వీట్స్ పంపిణీ చేశారు..స్కూల్ కమిటీ చైర్మన్ పుల్లింగల వెంకట అప్పారావు విక్టరీ వెంకటేష్ జన్మదిన కేక్ కట్ చేసి పిల్లలకి పంచిపెట్టారు.ఈకార్యక్రమం లో అనకాపల్లి రానా ఫాన్స్ ప్రెసిడెంట్ యం. సోమేశ్, హరిపాలెం వెంకటేష్ ఫాన్స్ ప్రెసిడెంట్ పలివేల రాము,పాఠశాలహెడ్మాస్టర్.రామునాయుడు,కె.రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు చందు మాట్లాడుతూ..ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ టీం ద్వారా వెంకటేష్ అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

# టిడ్కో గృహాల జోలికి వస్తే తరిమికొడతాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** టిడ్కో గృహాల విషయంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి పట్టణంలో పేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు.ఆయన చేతకాని తనం వలన1800 కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అనకాపల్లిలో పేదలు మంత్రి అమర్నాథ్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మంగళవారం అనకాపల్లి పట్టణం,80వ వార్డు, గవరపాలెంలోని శ్రీ నూకాంబికా అమ్మవారి గుడి, విల్లూరి వారి వీది, ఎస్సీ కాలనీ, రజకుల కాలనీ ప్రాంతాల్లో అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు డి ఎస్ ఎం కె జోగి నాయుడు ఆధ్వర్యంలో జరిగినా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైకాపా నిరంకుశ పాలనను ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం వలనే రాష్ట్రానికి ఈ ఖర్మ పట్టిందని అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ టిడ్కో గృహాల విషయంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో 80వ వార్డు నాయకులు బొడ్డేడ శ్రీనివాసరావు, బీవీ సూరి అప్పారావు, కాండ్రేగుల రాజు, బుద్ద శ్రీను, కర్రి కళ్యాణ్, బుద్ధ ఈశ్వరరావు, కర్రి మహాలక్ష్మి నాయుడు, చదరం శివ అప్పారావు, సాలాపు నాయుడు, దొడ్డి కోటి, మొల్లి చరణ్, ఆళ్ల జగన్, తదితరులు పాల్గొన్నారు.

# నేవీ నిర్వాసిత కాలనీ అభివృద్ధికి చర్యలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాంబిల్లి మండలం ఎం. చింతువ వద్ద ఏర్పాటుచేసిన ఎన్ఏఓబి నిర్వాసిత కాలనీ లో అన్ని మౌలిక వసతులు మరింత అభివృద్ధి చేస్తామని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తెలిపారు. మంగళవారం ఆమె వివిధ శాఖల జిల్లా అధికారులుతో కలసి కాలనీని సందర్శించారు. అక్కడ ప్రజలతో జేసీ మాట్లాడుతూ గ్రామాన్ని దత్తత తీసుకోనున్నట్లు తెలిపారు. రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, విద్యా, వైద్యం, తదితర రంగాలలో అవసరమైన చర్యలు చేపడతామన్నారు. గ్రామం అంతా జాయింట్ కలెక్టర్ తిరిగి మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానికులు చెప్పిన విషయాలపై స్పందిస్తూ చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ డి సి అనిత, ఆర్డీఓ చిన్ని కృష్ణ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ హేమంత్, మత్స్య శాఖ డిడి లక్ష్మణరావు, విద్యాశాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల జిల్లా అధికారులు తాశీల్దార్ భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.



# విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సర్వేయర్లు సకాలంలో నెలవారీ నివేదికలు సమర్పించాలని సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో సర్వేశాఖ సాదారణవిధులు, రీసర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్ మాట్లాడుతూ మండల సర్వేయర్లు రోజువారీ విధులలో నిర్లక్ష్యం వహించడంపై అసంతృప్తి వ్యక్తంచేసారు. సకాలంలో నివేదకలు సమర్పించని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సర్వేశాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించాలని, సిబ్బంది పనితీరుపై ప్రతి రెండు నెలలకు సమీక్ష నిర్వహించాలన్నారు. సిబ్బంది పనితీరుపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. సిబ్బంది ముందస్తు అనుమతి లేకుండా సెలవుపై వెళ్లకూడదని, సెలవు పెట్టినపుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నివేదికలు సమగ్రంగా తప్పులు లేకుండా సమర్పించాలని, ప్రతి నివేదిక సంతకంతో కూడి ఉండాలన్నారు. పెండింగు పనులను పదిరోజులలో పూర్తి చేయాలని తెలిపారు. బాగా పనిచేసే అధికారులకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, డివిజనల్ డిప్యూటీ ఇనస్పెక్టర్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# శర వేగంతొ రోడ్ విస్తరణ పనులు



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** జి.వి. యం.సి. కమిషనర్ రాజ బాబు ఆదేశాలు మేరకు 28 వార్డ్ లో సెవెన్ హిల్స్ హాస్పిటల్ నుండి జగదంబ వరుకు 100 అడుగులు మరియు జగదంబ నుండి క్వీన్ మేరీ స్కూల్ వరుకు 60 అడుగులు విస్తరణ పనులు మొదలుఅయింది ఈ యొక్క కార్యక్రమంలో సీ. సీ. పీ సురేష్ ఆధ్వర్యంలో డి. సీ. పి సంజే యరత్న కుమార్, టీ.పీ.ర్ వినయ్ ప్రసాద్ టీ. పీ. స్ వరప్రసాద్ మరుయు సచివాలయం సిబ్బంది ఈ యొక్క కర్య క్రమంలో పాల్గొన్నారు

## గురజాడ రచనల అనువాదకుడు అవసరాల సూర్యారావు జయంతి (డిసెంబర్ 14)




అవసరాల సూర్యారావు తెలుగు రచయిత. ఈయన మహాకవి డైరీలు లేఖలు, మాటా - మంతీ మొదలగు వాటికి సంపాదకత్వం వహించి ప్రచురించారు . ' సంస్కర్త హృదయం ' అనే గురజాడ కథను ఆంగ్లం లోనికి అనువదించారు . వీరు డిసెంబర్ 14,1923 న తూర్పు గోదావరి జిల్లాలోని పొందూరు లో జన్మించారు.

గురజాడను తెలుగు వారికి బాగా పరిచయం చేసిన వ్యక్తిగా చెప్పుకోవలసింది శ్రీశ్రీ అయితే అతని రచనలను అందించిన వారిలో ప్రథముడు అవసరాల సూర్యారావు. అయన గురజాడ రాతప్రతులను అర్థం చేసుకుని, అనువదించిన వ్యక్తి. చాలా ఏళ్ళపాటు అవన్నీ గురజాడ రాసినవే అనుకున్నారు కానీ అనువాదమన్న మాట మరచిపోయారు. ఆ రోజులలో అవసరాల ఒక చేయి పనిచేయక, చాలా పేదరికంలో ఉంటూ కూడా అంకిత భావంతో ఈ యజ్ఞం నెరవేర్చారు . గురజాడ ఏ పదం ఎలా వాడతాడో అవసరాలకు తెలిసినట్టు మరెవరికీ తెలియదని ఆరుద్ర అంతటి పరిశోధకుడే మెచ్చుకున్నారు . ఇప్పుడు సంపుటాల కొద్దీ ముద్రించేందుకు ఆర్థిక వనరులు, సాంకేతిక సదుపాయాలు ఉన్నాయి కానీ, ఆ రోజుల్లో స్కానర్ల సహాయంతో ఇమేజి పెంచి చూసుకొనే సదుపాయాలు లేవు. కంప్యూటర్లు లేవు. అప్పట్లోనే అన్ని సంపుటాలు క్రమబద్ధంగా పూర్తిచేయడంలో సూర్యారావు నిబద్ధత తెలుస్తుంది.

దురదృష్టవశాత్తూ ఈ క్రమంలో కొన్ని చోట్ల అనువాదాల తప్పులు దొర్లడం నిజమే కానీ భావానికి హాని కలిగించేవిగా లేవు. ప్రధానంగా నాటక కర్త అయిన అతను నల్లబూట్లు, పంజరం మొదలైన నాటికలు రాశారు . పంజరం ఆంధ్ర నాటక పరిషత్తు వారి బహుమానం పొందింది. ముల్క్ రాజ్ ఆనంద్ నవల కూలీని ఆంధ్రీకరించారు. ఆకాశ దీపాలు అవసరాల కథలు అతని రచనలు. వీరు మార్చి 24, 1963 న మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# కింగ్ ఆఫ్ క్రిప్టో' బ్యాంక్‌మన్ ఫ్రీడ్ అరెస్ట్



**న్యూయార్క్:** దివాలా తీసిన క్రిప్టో సంస్థ ఎఫ్‌టీఎక్స్ మాజీ సీఈఓ శామ్ బ్యాంక్‌మన్ ఫ్రీడ్‌ను బహమాస్‌లో పోలీసులు అరెస్టు చేశారు. అమెరికా ప్రభుత్వం, బహమాస్ దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసు అధికారులు తెలిపారు. ఎఫ్‌టీఎక్స్ పతనం తర్వాత ఆయనపై ఇరు దేశాల్లో పలు ఆర్థిక నేరాల కింద అభియోగాలు ఉన్న విషయం తెలిసిందే.

'హౌస్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కమిటీ' ముందు హాజరుకావాల్సిన ఒకరోజు ముందే ఫ్రీడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఆయన్ని వెంటనే అమెరికాకు అప్పగిస్తామని బహమాస్ అటార్నీ జనరల్ ర్యాన్ పిండర్ తెలిపారు. అలాగే తాము కూడా ప్రత్యేకంగా దర్యాప్తు కొనసాగిస్తామని పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించి, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేస్తూ ఎఫ్‌టీఎక్స్ పతనానికి కారణమైన వారందరినీ చట్టం ముందు నిలబెట్టడానికి యూఎస్‌తో కలిసి పనిచేస్తామని బహమాస్ ప్రధాని ఫిలిప్ డేవిస్ తెలిపారు. మరోవైపు అమెరికా సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ సైతం ఆయనపై కేసు నమోదు చేస్తామని తెలిపింది. అమెరికా సెక్యూరిటీ నిబంధనల్ని ఫ్రీడ్ ఉల్లంఘించినట్లు పేర్కొంది.

ఎఫ్‌టీఎక్స్ బహమాస్ కేంద్రంగా పనిచేస్తోంది. సంస్థ పతనం తర్వాత ఫ్రీడ్ ఆ దేశ రాజధాని నాసావూలోని తన విలాసవంతమైన భవంతిలోనే నివసిస్తున్నారు. ఎఫ్‌టీఎక్స్ నవంబరు 11న దివాలా ప్రక్రియకు దరఖాస్తు చేసుకుంది. అప్పటి వరకు ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద క్రిప్టో ఎక్స్ఛేంజీ. కస్టమర్ల డిపాజిట్లను ఈ సంస్థ తమ పెట్టుబడి కంపెనీ అలమెడా రీసెర్చ్‌తో కలపడంతో వివాదం మొదలైంది.

బ్యాంక్‌మన్ ఫ్రీడ్‌ను ఓ దశలో 'కింగ్ ఆఫ్ క్రిప్టో'గా అభివర్ణించారు. ఎఫ్‌టీఎక్స్ పతనానికి ముందు వాషింగ్టన్‌లోని ప్రముఖ వ్యక్తుల్లో ఒకరిగా పేరుగాంచారు. వామపక్ష, ప్రజాస్వామ్య భావజాలం ఉన్న రాజకీయపరమైన కార్యక్రమాలకు ఆయన మిలియన్ల డాలర్లు విరాళంగా ఇచ్చి వార్తల్లో నిలిచారు. ఒక్క నెల వ్యవధిలోనే కథ పూర్తిగా అడ్డం తిరిగింది. సరికొత్త డిజిటల్ ఫైనాన్స్ యుగ వైతాళికుడిగా పేరుగాంచిన ఫ్రీడ్ ఇప్పుడు ఊచలు లెక్కెట్టాల్సిన పరిస్థితి తలెత్తింది.

ఎఫ్‌టీఎక్స్ దివాలా వల్ల ప్రపంచమంతటా 10 లక్షల మందికి పైగా క్రిప్టో మదుపరులు తీవ్రంగా నష్టపోయారు. దివాలా తీయకుండా ఆపడానికి కావాల్సిన 800 కోట్ల డాలర్లను బ్యాంక్‌మన్ ఫ్రీడ్ సేకరించలేకపోయారు. ఈ ఏడాది జనవరిలో ఎఫ్‌టీఎక్స్ మార్కెట్ విలువను 3,200 కోట్ల డాలర్లుగా లెక్కగట్టారు. నేడు ప్రపంచమంతటా విస్తరించిన 134 ఎఫ్‌టీఎక్స్ అనుబంధ సంస్థల నెత్తిపై 5,000 కోట్ల డాలర్ల అప్పులు ఉన్నాయి. 2019లో స్థాపితమైన ఎఫ్‌టీఎక్స్‌లో వెంచర్ పెట్టుబడిదారులు, పింఛన్ నిధులు, కంపెనీలు, ఇతర భారీ మదుపరులు వందల కోట్ల డాలర్లు గుమ్మరించారు. చివరకు ఎఫ్‌టీఎక్స్ ఉద్యోగులు సైతం మదుపు చేశారు. నిరుడు చేతిలో డబ్బు తిరగక ఇబ్బంది పడుతున్న ఇతర క్రిప్టో ఎక్స్ఛేంజీలకు ఎఫ్‌టీఎక్స్ 740 కోట్ల డాలర్లను రుణంగా ఇచ్చింది. ఇప్పుడు తానే బోల్తా పడింది.

# ఆర్థిక సంవత్సరపు ట్రేడ్ లైసెన్సులు రేట్లు వర్తక వాణిజ్య వ్యాపారులు అందరికీ అందుబాటులో ఉండాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో మంగళవారం నాడు పార్వతిపురం పురపాలక సంఘము సమావేశ మందిరంలో చైర్ పర్సన్ సమక్షంలో కమిషనర్ అధ్యక్షతన పురపాలక సంఘం ట్రేడర్లు, వర్తక వాణిజ్య వ్యాపారులు అందరితో పాటు కలిసి జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొనడం జరిగినది. ఈ సమావేశంలో ప్రధానంగా వచ్చే ఏడాది 2023 ఏప్రిల్ మాసం నుంచి అమలు చేయబోయే ట్రేడ్ లైసెన్సులు రేట్లుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందుగా వ్యాపార సంఘాలు, వర్తకులు నుంచి సలహాలు, సూచనలు ఈ సమావేశంలో తీసుకుని అందరికీ అందుబాటులో ఉండే రేట్లను నిర్ణయించడం జరుగుతుంది అని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలియచేశారు. ఇదే అంశంపై గత 2022 - 2023 సంవత్సరములో పెంచిన ట్రేడ్ లైసెన్సులు రేట్లు ఎక్కువగా ఉన్నాయని కొన్ని వర్గాల వ్యాపారస్తులు, వర్తకసంఘాలు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు వాటిని తగ్గించాలని కమిషనరు, పార్వతీపురం పురపాలక సంఘం వారికి దరఖాస్తులు చేసుకొని యున్నారు అని కమీసనర్ కౌన్సిల్ లో తెలియచేశారు. ఎమ్మెల్యే ఈ అంశంపై మాట్లాడుతూ పై వారందరి అభ్యర్థనలను పరిశీలించిన పిమ్మట బొబ్బిలి మరియు తణుకు పురపాలక సంఘాల ట్రేడ్ లైసెన్సులను పరిశీలించి కొన్ని రకాల వ్యాపారాల ట్రేడ్ రేట్లు సవరించుటకు ఈనాటి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది అని అలానే వచ్చే 2023 - 2024 సంవత్సరానికి సవరించి నటువంటి ట్రేడ్ లైసెన్సు రేట్లను కౌన్సిల్ వారి సమక్షంలో షెడ్యూల్ రేట్లకు ఆమోదం తెలుపుతూ తుది జాబితా త్వరలోనే అన్ని వ్యాపార వర్గాలకు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, వైస్ చైర్ పర్సన్ కే రుక్మిణీ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కమిషనర్ రామాప్పల నాయుడు, మున్సిపల్ అధికారులు, వివిధ వర్తక వాణిజ్య సంఘాల ప్రతినిధులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి నేత్రదానం... ఇద్దరి జీవితాలకు వెలుగు




విజయనగరం: ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపునివ్వడం ద్వారా వారి జీవితాల్లో వెలుగును నింపవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. నేత్రదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి, అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కంటోన్మెంటులోని ఇండియన్ రెడ్‌క్రాస్ కొత్త భవనంలో, నేత్రదాన కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని చెప్పారు. కళ్లు లేనివారికి మాత్రమే చూపువిలువ తెలుస్తుందని అన్నారు. ఇలాంటి వారికి చూపునిచ్చేందుకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నేత్రదాన కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. నేత్రదానం చేసిన వారినుంచి కార్నియాను సేకరించడానికి ఈ ఐ బ్యాంకు కార్నియా కలక్షన్ సెంటర్ ఉపయోడపడుతుందని చెప్పారు. ప్రస్తుతానికి ఎల్‌వి ప్రసాద్ లేబరేటరీలో కార్నియాలను భద్రపరచడం జరుగుతోందని చెప్పారు. భవిష్యత్తులో ఇక్కడే భద్రపరిచి, కంటి శస్త్రచికిత్సలను కూడా చేసే స్థాయికి రెడ్‌క్రాస్ ఎదగాలని ఆకాంక్షించారు. నేత్రదానం చేసిన వారినుంచి కళ్లను తొలగించడం జరగదని, కేవలం కార్నియాను మాత్రమే సేకరించడం జరుగుతుందని చెప్పారు. మరణించిన తరువాత కళ్లను వృధా చేయకుండా, మరొకరి జీవితాలకు వెలుగునివ్వాలని సూచించారు. నేత్రదానం పట్ల భయాన్ని, అపోహలను విడనాడి పెద్ద సంఖ్యలో ప్రజలు ముందుకు రావాలని కోరారు.

జిల్లాలో కేన్సర్ నిర్ధారణా శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో చాలామందికి అడ్డపొగ త్రాగడం అలవాటు వల్ల, నోటి కేన్సర్ కేసులు ఎక్కువగా వస్తున్నాయని చెప్పారు. సర్వైకల్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్ కూడా కేసులు కూడా ఉన్నాయని చెప్పారు. ఎంత త్వరగా కేన్సర్‌ను గుర్తించగలిగితే, నయం చేసుకొనే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయని అన్నారు. దీనికోసం కేన్సర్ స్కీనింగ్ పరీక్షలు దోహదపడతాయని చెప్పారు. బైపిసి చదివిన విద్యార్థినులకు నైపుణ్య శిక్షణా కేంద్రం ద్వారా ఏఎన్ఎం శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. కేన్సర్ పట్ల అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్న రెడ్ క్రాస్‌ను అభినందించారు. దీనికి సంబంధించిన కరపత్రాలను, బోర్డులను కలెక్టర్ ఆవిష్కరించారు. నేత్రదాన కేంద్రానికి దాతల నుంచి విరాళాలను స్వీకరించారు.

ఎల్‌బిఆర్ ఫౌండేషన్ ట్రస్టీలు ఎల్.రవీంద్రబాబు, ఎల్. శరత్‌బాబు, ఐ బ్యాంకు ఏర్పాటుకోసం రూ.లక్ష నగదు, అవసరమైన పరికరాలను అందజేశారు. రెడ్‌క్రాస్ ను అభినందిస్తూ పట్టణ ప్రముఖులు పిళ్లా విజయకుమార్ రూ.లక్ష చెక్కును విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ కెఆర్‌డి ప్రసాదరావు, కార్యదర్శి కె.సత్యం, జిల్లా సైనిక సంక్షేమాధికారి మజ్జి కృష్ణారావు, రెడ్‌క్రాస్ సభ్యులు డాక్టర్ ఎన్‌వి సూర్యనారాయణ, ఎస్ఎస్ఎస్ఎస్ విఆర్ఎం రాజు, డాక్టర్ ఎం.వెంకటేశ్వర్రావు, చదలవాడ ప్రసాద్, ఆర్.కె. జైన్, కమిటీ సభ్యులు వై.సత్తిరాజుల నాయుడు, టి.రామారావు, బి.రామకృష్ణారావు, టి.రామకృష్ణ, ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి ప్రతినిధులు డాక్టర్ అజిత్, రెడ్‌క్రాస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో ట్రాఫిక్‌ను తగ్గించేందుకు కీలక చర్యలు



దిల్లీలోని ఇందిరా గాంధీ ఎయిర్‌పోర్టు నుంచి దేశీయంగా విమాన ప్రయాణం చేయాల్సిన వారు కనీసం 3.5 గంటల ముందు విమానాశ్రయానికి చేరుకోవాలని ఇండిగో ఎయిర్‌లైన్స్ తన ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. 7 కిలోల లోపు బరువుండే ఒకే బ్యాగ్‌తో వస్తే వీలైనంత త్వరగా సెక్యూరిటీ క్లియరెన్స్ లభిస్తుందని పేర్కొంది. ఇప్పటికే అధికారులు ఈ విమానాశ్రయంలో ట్రాఫిక్‌ను తగ్గించేందుకు కీలక చర్యలు తీసుకొన్నారు. ఉదయం రద్దీ వేళల్లో విమానాల సంఖ్యను తగ్గించనున్నారు. దీంతోపాటు కొన్ని విమానాలను టెర్మినల్-3 నుంచి మళ్లించనున్నారు.

ఇండిగో ఎయిర్‌లైన్స్ తన అడ్వైజరీలో పలు విషయాలను ప్రయాణికులతో పంచుకొంది. చెక్‌ఇన్, బోర్డింగ్‌కు అనుకున్నదాని కంటే ఎక్కువ సమయం పట్టొచ్చని పేర్కొంది. ప్రయాణికులు వారి వెబ్ చెక్‌ఇన్‌ను పూర్తిచేసుకొని రావాలని సూచించింది. ఇందిరాగాంధీ విమానాశ్రయంలోని టీ3లోకి ప్రవేశించడానికి గేట్ నం:5, గేట్ నం: 6 మార్గాలను ఎంచుకోవాలని కోరింది. దిల్లీ విమానాశ్రయంపై ఫిర్యాదులు వెల్లువెత్తిన నేపథ్యంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సోమవారం అక్కడ సందర్శించారు. టెర్మినల్-3లో ఏర్పాట్లతోపాటు అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అధికారులతో చర్చించి.. పరిస్థితులను చక్కదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయించారు.

# కోర్టు కేసులపై సకాలంలో చర్యలు తీసుకోవాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కోర్టు కేసులపై తక్షణమే స్పందించాలని, సకాలంలో చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టరు ఒ. ఆనంద్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయంలో ప్రభుత్వ శాఖల నోడల్ అధికారులతో కోర్టు కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్ మాట్లాడుతూ ప్రస్తుతం పెండింగులో గల కేసులన్నింటిపై పదిహేను రోజులలో చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యల నివేదికను కేసులవారీగా నివేదించాలని నోడల్ అధికారులను ఆదేశించారు. కేసులపై ఎప్పటి కప్పుడు స్పందించాలని, సరైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రొసీజరు ప్రకారం కేసులను ఫాలో అయితే ఆన్ లైన్ నందు కేసులు పూర్తి వివరాలు అందుబాటులోనికి వస్తాయని తెలిపారు. పెండింగు కోర్టు కేసులను అందుకు గాను కేటాయించిన మొబైల్ యాప్ నందు నమోదు చేయాలన్నారు. కేసులు విషయంలో సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని, సిబ్బందికి ఈ విషయంలో అవసరమైతే శిక్షణాతరగతులు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టరు కార్యాలయ సి-సెక్షను సూపరింటెండెంటు డి. శేఖర్, ప్రభుత్వ శాఖల కోర్టు కేసుల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఆడ పిల్లలంతా చదువుకోవాలి




విజయనగరం: బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ కార్యక్రమం క్రింద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం 88 మంది నిరుపేద బాలికలకు సైకిళ్లను కలెక్టర్ సూర్య కుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదే విధంగా కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమం క్రింద 34 మంది మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైకిళ్లను పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ప్రతినిధులను అభినందించారు. సైకిళ్ల పంపిణీ, రక్త దానం ద్వారా మంచి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. బాలికలకు పాఠశాల కు నడిచి వెళ్లే బాధ తప్పింది కావున బాగా చదువుకొని మెరిట్ మీద పాస్ కావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు జైన్, ఉమ, డా. వెంకటేశ్వర రావు, డా.పద్మావతి, కాశీ విశ్వనాధం, రాధికా రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాది ఘాతుకం

**మియాపూర్:** హైదరాబాద్‌లోని మియాపూర్ పరిధి ఆదిత్యనగర్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ యువతి, ఆమె తల్లిని ప్రేమోన్మాది సందీప్ కత్తితో పొడిచాడు. అనంతరం తాను కూడా గొంతు కోసుకున్నాడు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు ప్రేమ వ్యవహారమే కారణంగా తెలుస్తోంది. మియాపూర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దీనికి సంబంధిచిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఈ దుంప కూరలు తింటే.. క్యాన్సర్, గుండె సమస్యలు రావు..!



దుంప కూరగాయలు.. దాదాపు అన్ని కాలాల్లోనూ లభిస్తాయి. కానీ, శీతాకాలం ఇంకా ఎక్కువగా ఉంటాయి. ఈ కాలంలో దుంప కూరగాయల రేట్లు కూడా చీప్‌గానే ఉంటాయి. ఈ కాలంలో దుంప కూరగాయలు మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరానికి అన్ని విధాలుగా మేలు జరుగుతుందని అమెరికన్ డాక్టర్ జోషాక్స్ అన్నారు. దుంపల్లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలో క్యాలరీలు, ప్యాట్స్, కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటాయి. దుంప కూరల్లో కెరోటినాయిడ్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటిలో పొటాషియం, ఫోలేట్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్లు ఎ, బి, సి, మాంగనీస్, ఐరన్, కాపర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. దుంప కూరలు తరచుగా తీసుకుంటే.. ఫైబర్ లోపం దూరం అవుతుందని అమెరికన్ డాక్టర్ జోషాక్స్ అన్నారు. ఇవి డైట్‌లో చేర్చుకంటే.. త్వరగా బరువు తగ్గుతారు, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది, క్యాన్సర్, గుండె సమస్యలు నుంచి రక్షణ లభిస్తుంది. కొలెస్ట్రాల్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. దుంప కూరలు..

**బీట్‌రూట్..** బీట్‌రూట్‌లో బీటైన్ అనే యాంటీ ఆక్సిడెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. వీటిలో నైట్రేట్లు ఉంటాయి, ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచడంలో, బీపీని తగ్గించడంలో సహాయపడతాయి. అంతే కాకుండా పొటాషియం, మాంగనీస్, ఐరన్, ఫోలేట్, బి విటమిన్లు వంటి మూలకాలు ఇందులో సమృద్ధిగా ఉంటాయి. బీట్‌రూట్‌లోని 'బెలాటిన్' అనే యాంటీఆక్సిడెంట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. దీంట్లో పొటాషియం, ఫోలేట్ నిల్వలూ ఎక్కువే. ఇవి నాడులు సక్రమంగా పనిచేసేలా చూడటమే కాకుండా మెదడు చురుగ్గా ఉండేలా చేస్తాయి. దీంట్లో ఐరన్ పెద్ద మొత్తంలోనే ఉంటుంది. ఇది రక్తహీనత రాకుండా చూస్తుంది.

**క్యారెట్..** క్యారెట్‌లో ఎ,సి,కె,బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. గుండెకు మంచిది. హైబీపీని తగ్గిస్తాయి. టైప్-2 డయాబెటిస్‌ను తగ్గిస్తాయి. మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు నయమౌతాయి. క్యాన్సర్ కారకాలను నియంత్రిస్తాయి. క్యారెట్‌లో బీటా కెరోటిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కెరోటినాయిడ్. బీటా కెరోటిన్ శరీరం లోపల విటమిన్ ఎగా మారుతుంది. కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది, ఇమ్యూనిటీ పెంచుతుంది.

**చిలగడ దుంప..** చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్ చిలగడ దుంప తింటే.. మంచిది. దీనిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. అంతర్గత అవయవాల వాపుని తగ్గిస్తాయి. ఫైబ్రినోజెన్ రక్తం గడ్డకట్టకుండా సాయపడుతుంది. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి.

**టర్నిప్..** టర్నిప్‌లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది, ఇన్‌ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. టర్నిప్‌లో విటమిన్ ఎ, బి , సి, కాల్షియం, ఐరన్, పొటాషియం, మాంగనీస్, రాగి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**ముల్లంగి..** ముల్లంగిలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ముల్లంగిలో విటమిన్ ఎ, బి6, ఇ, కె, ఫైబర్, జింక్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్, కాల్షియం, ఐరన్, మాంగనీస్ వంటి మినరల్స్ మెండుగా ఉంటాయి. దీనిలో కాటెచిన్స్, పైరోగల్లోల్, వెనిలిక్ యాసిడ్, ఫినోలిక్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ముల్లంగిలో గ్లూకోరాఫానిన్ అనే క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. ముల్లంగి రక్తనాళాల ఎలాస్టిసిటీని మెరుగుపరుస్తుంది, హైపర్ టెన్షన్ తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకం, పైల్స్ సమస్యతో బాధపడుతుంటే.. ఇది బెస్ట్ ఆప్షన్.

# ఈ సీజన్‌లో ఆకుకూరలు కచ్చితంగా తినాలి..!



ఆకు కూరలు మన డైట్‌లో ఎక్కువగా తీసుకుంటే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని మనకు తెలుసు. ముఖ్యంగా మెంతి కూరలోని పోషకాలు.. మనల్ని చాలా అనారోగ్యాల నుంచి రక్షిస్తాయి. ముఖ్యంగా శీతాకాలం మన డైట్‌లో మెంతి కూరను ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో మన శరీరంలో ఇమ్యూనిటీ కొంచెం తక్కువగా ఉంటుంది. మన వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరచుకోవడానికి.. మెంతికూర సహాయపడుతుంది. మెంతికూరలో డైటరీ ఫైబర్, ప్రొటీన్, విటమిన్ ఏ, సీ, బీ, ఐరన్, కాల్షియం, సోడియం, పొటాషియం, రాగి, మెగ్నీషియం, పాస్పరస్, జింక్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి మనం ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడతాయి.

**బరువు కంట్రోల్‌లో ఉంటారు..** శీతాకాలంలో మనం బరువు పెరిగే.. ఛాన్సెస్ ఎక్కువగా ఉంటాయి. చలి కారణంగా.. వర్కవుట్స్ చేయడం కుదరదు. ఈ కాలంలో బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మెంతి కూర సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. ఇందులో ఉండే ఫైబర్... ఆహారాన్ని సక్రమంగా జీర్ణం చేయడంలో సహకరిస్తుంది. ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. దీని వల్ల కడుపు చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. అతిగా తినే అలవాటునీ తగ్గిస్తుంది. ఈ రెండూ బరువు పెరగకుండా చేస్తాయి.

**క్యాన్సర్‌కు చెక్..** మెంతికూరలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీనిలో విటమిన్ సి, విటమిన్ ఎ, బీటా కెరోటిన్ మెండుగా ఉంటాయి. శరీర జీవక్రియ సరిగ్గా లేకపోతే.. ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి. దీని కారణంగా మన శరీరంలో కణాలు, అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. మెంతికూరలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. తద్వారా ఇన్‌ఫ్లమేటరీ పరిస్థితులు, ఇన్‌ఫెక్షన్లు, క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. మెంతి కూరలో యాంటీకార్సినోజెనిక్ లక్షణాలు ఉన్నాయి. మెంతికూరలోని సపోనిన్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. పెద్దప్రేగు, ప్రోస్టేట్ క్యాన్సర్‌లో ఇది ప్రభావవంతంగా ఉంటుందని అధ్యయనం వెల్లడించింది.

**కడుపులో సమస్యలు మాయం..** మెంతికూరలోని పీచు సూక్ష్మజీవులకు ఆహారంగా పనిచేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. అవి ప్రేగుల నుంచి టిని పీల్చుకుంటాయి, పేగులను మృదువుగా చేస్తాయి. మెంతికూర తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే.. బౌల్ మూవ్‌మెంట్ మంచిగా జరుగుతుంది. మెంతి కూర అజీర్తి, మలబద్ధకం, ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యలను దూరం చేస్తుంది.

**షుగర్ పేషెంట్స్‌కు మంచిది..** మెంతి కూర రక్తంలో గ్లూకోజ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మెంతికూరలో ఉండే అమైనో యాసిడ్‌కు యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది ఇన్సులిన్ స్రావాన్ని ప్రేరేపిస్తుంది, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దింతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్‌ను నివారించడానికీ ఇది ఎఫెక్టివ్‌గా ఉంటుంది.

**ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటాయి..** ఇందులో ఎక్కువ మోతాదులో క్యాల్షియం, మెగ్నీషియం, కొద్దిమోతాదులో డి లభిస్తాయి. ఇవి ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. మెంతికూరలో డయోస్జెనిన్ ఒక సమ్మేళనం ఉంటుంది. ఇది ఆస్టియోపోరసిస్ ముప్పును తగ్గిస్తుంది.

**గుండెకు మేలు చేస్తుంది..** మెంతికూరలో గెలాక్టోమన్నన్ ఉంటుంది. ఇది మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. అధిక కొలెస్ట్రాల్‌తో ఇబ్బందిపడే వారు క్రమం తప్పక మెంతి కూరను తీసుకోవడం మంచిదంటున్నాయి పలు అధ్యయనాలు. దీనిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. పొటాషియం హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి.

# మీ కొలెస్ట్రాల్ లెవెల్స్ అదుపులో ఉండాలా?




మీరు తినేవి మరియు మీరు దూరంగా ఉండేవి మీ గుండె ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. ఇది మీ ఆహారంలో కొన్ని మార్పులు చేయాలని సిఫార్సు చేస్తుంది, ముఖ్యంగా మీ శరీరంలో 'చెడు' కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు. వీటిలో మీరు సంతృప్త మరియు ట్రాన్స్ కొవ్వుల తీసుకోవడం తగ్గించడం, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మరియు కరిగే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు తినడం మరియు పాల ఉత్పత్తులలో ఉండే వెయ్ ప్రొటీన్‌ని మీ ఆహారంలో చేర్చుకోవడం వంటివి ఉన్నాయి.

అయినప్పటికీ, కొన్ని ప్రోటీన్లు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని మరియు శరీరంలోని అదనపు కొవ్వును తగ్గించడానికి లేదా తొలగించడానికి సహాయపడతాయని నిపుణులు భావిస్తున్నారు. మీ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో మీ ఆహారం ఎందుకు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో ఈ కథనంలో తెలుసుకోండి.

తెలివిగా ప్రోటీన్ ఎంచుకోండి ప్రోటీన్ చాలా ముఖ్యమైన మాక్రోన్యూట్రియెంట్. శక్తి స్థాయిలను పెంచడం అవసరం. వ్యాయామం చేసేవారికి కండరాల నిర్మాణానికి ప్రోటీన్ కూడా అవసరం. ఇది మాంసం, పౌల్ట్రీ, చేపలు, గుడ్లు మరియు పాల ఆహారాలతో సహా వివిధ రకాల ఆహారాలలో కనిపిస్తుంది. అయితే, మీ ప్రమాదాన్ని తగ్గించడానికి లేదా అదనపు శరీర కొవ్వును తగ్గించడానికి, మీరు ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు చేయాలి. అన్ని మాంసాలలో ప్రొటీన్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, అన్నీ ఆరోగ్యకరమైనవి కావు.

అనారోగ్యకరమైన కొవ్వు పదార్థాలు పంది మాంసం మరియు సాసేజ్ వంటి ప్రాసెస్ చేసిన మాంసాలలో %ూణూ% కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. ఇవి గుండెకు హానికరం అంటున్నారు. పోషకాలు అధికంగా మరియు అనారోగ్యకరమైన కొవ్వులు తక్కువగా ఉండే వివిధ రకాల మొక్కల మరియు జంతు ఆధారిత ప్రోటీన్ ఆహారాలను ఎంచుకోవచ్చు. కొలెస్ట్రాల్‌ను తగ్గించే కొన్ని ఆరోగ్యకరమైన ప్రోటీన్ మూలాలు ఇక్కడ ఉన్నాయి.

సీఫుడ్ మీరు మాంసాహారం తీసుకోని వారు మరియు మాంసాహారాన్ని నివారించలేకపోతే, చేపలను ఎంచుకోండి. ఇది రెడ్ మీట్‌కు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. ఇందులో సంతృప్త కొవ్వు తక్కువగా ఉంటుంది మరియు ప్రొటీన్ అధికంగా ఉంటుంది. అన్ని చేపలలో కొంత మొత్తంలో కొలెస్ట్రాల్ ఉన్నప్పటికీ, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే కొవ్వులు కూడా ఉంటాయి. సాల్మన్, మాకేరెల్ మరియు ట్యూనాలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ముఖ్యమైన ఆహార కొవ్వులు. అవి వాస్తవానికి ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి.

పప్పులు చిక్కుళ్ళు మొక్కల ఆధారిత ప్రొటీన్ ఆహారాలు. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. పప్పు దినుసులలో ఉండే ఫైబర్ పేగులలో కొలెస్ట్రాల్ శోషణను తగ్గిస్తుంది. అందువల్ల, ఇవి ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియా వృద్ధిని ప్రోత్సహిస్తాయి మరియు జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే పప్పుధాన్యాలు, బీన్స్ ఎక్కువగా తినడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి.

గింజలు మరియు విత్తనాలు బాదం, పిస్తా, వాల్‌నట్‌లు, అవిసె గింజలు మరియు నువ్వులు వంటి గింజలు మరియు గింజలు మీ గుండెను రక్షించడంలో సహాయపడతాయి మరియు శరీరంలోని 'చెడు' LDL కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. వీటిలో చాలా వరకు ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు మీ గుండెకు అవసరమైన ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అదనంగా, వాటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది మరియు వాటిని మీ జీర్ణవ్యవస్థకు గొప్ప ఆహారంగా మారుస్తుంది.

తృణధాన్యాలు అవసరం హెూల్ వీట్, బుక్వీట్, ఉసిరి మరియు క్వినోవా వంటి తృణధాన్యాలు ప్రొటీన్ యొక్క పుష్కలంగా మూలాలు. అవి విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్, ఫైబర్ మరియు ఇతర ఆరోగ్యకరమైన మొక్కల సమ్మేళనాలతో సహా అనేక రకాల ముఖ్యమైన పోషకాలను కూడా కలిగి ఉంటాయి. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు తృణధాన్యాల ఆహారం తీసుకోవడం మంచిది. ఇది ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇది గుండెకు చాలా హానికరం. అదనంగా, అవి ఫైబర్ యొక్క అద్భుతమైన మూలాలు. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మాత్రమే కాకుండా బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది.

కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడే ఇతర అంశాలు ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకోవడమే కాకుండా, కేవలం అరగంట నడిచినా క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. నిశ్చల జీవనశైలి మధుమేహం, ఊబకాయం మరియు కొన్ని క్యాన్సర్‌లతో సహా అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని చెప్పబడింది. ధూమపానం మరియు మద్యపానం వంటి అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి, అందుకే చాలా మంది వైద్య నిపుణులు ఈ అలవాట్లను అరికట్టాలని సిఫార్సు చేస్తున్నారు.

# మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఇవి తినకూడనివి




ఉదయం మనం తీసుకునే బ్రేక్‌ఫాస్ట్ చాలా ముఖ్యమైన ఆహారం. మనం ఉదయం తీసుకునే ఆహారం ఆ రోజంతా పని చేయడానికి కావాల్సిన శక్తిని, ఉత్సాహాన్ని అందిస్తుంది. అందుకే, బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయవద్దని నిపుణులు సూచిస్తూ ఉంటారు. అలాగే, ఉదయం పూట టిఫిన్‌లో అన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి మన బ్రేక్ ఫాస్ట్‌లో ఫైబర్, ప్రొటీన్, కొవ్వులు, కార్బ్స్ సమంగా ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు అధికంగా ఉండే మొలకలు, ఉడికించిన కూరగాయల ముక్కలు, తాజా పండ్లు, ఉడికించిన గుడ్డు తెల్లసొన ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకుంటే కడుపునిండిన భావన కలుగుతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేస్తే.. అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. హార్మోన్ల అసమతుల్యత, అధిక బరువు, నీరసం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కానీ, కొన్ని ఆహారాలు బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది కాదని అంటున్నారు. వాటిని తీసుకుంటే.. అధిక కొలెస్ట్రాల్, అధిక బరువు, డయాబెటిస్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

**ఆలూ పూరీ..** ఆలూ పూరీ చాలా మంది ఫేవరెట్ బ్రేక్‌ఫాస్ట్. ఇది నూనెలో ఫ్రై చేసి తయారు చేస్తారు. ఇందులో ప్రొటీన్, ఫైబర్ వంటి పోషకాలు ఉండవు. ఇది బ్రేక్‌ఫాస్ట్‌లో ఎక్కువగా తింటే.. శరీరంలో కొవ్వు, కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని కారణంగా.. అధిక బరువు, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

**సాంబార్, వడ..** సౌత్ ఇండియాలో సాధారణంగా చేసుకునే బ్రేక్‌ఫాస్ట్. ఇది కూడా డీప్ ఫ్రైడ్ ఫుడ్. దీనిని తయారు చేయడానికి మినపప్పు వాడతారు.. ఇది జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది.

**కార్న్ ఫ్లేక్స్..** వంట చేయడానికి మూడ్ లేనప్పుడు, పిల్లలకు ఈజీగా అయ్యే టిఫిన్ కోసం కార్న్ ఫ్లేక్స్ ప్రిఫర్ చేస్తూ ఉంటాం. కార్న్ ఫ్లేక్స్ బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే.. ఆరోగ్యానికి మంచిది కాదు. దీనిలో పంచదార, ఉప్పు ఎక్కువగా ఉంటుంది. కార్న్ ఫ్లేక్స్‌లో ఫైబర్ కూడా ఉండదు. అందువల్ల.. ఇది బ్రేక్‌ఫాస్ట్‌కు బెస్ట్ ఆప్షన్ కాదు.

**వైట్‌బ్రెడ్ జామ్..** చాలా మంది పిల్లలు.. బ్రెడ్, జామ్ తినడానికి ఇష్టపడతారు. కానీ, హెల్తీ బ్రేక్‌ఫాస్ట్ కాదు. దీనిలో చక్కెర, కార్బ్స్, ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగా అధికబరువు, డయాబెటిస్ బారినపడే ప్రమాదం ఉంది.



# మీ కిడ్నీ ఆరోగ్యాన్ని పాడు చేసేది ఈ అలవాట్లే

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఉండాల్సిన ప్రధాన లక్ష ణాల్లో ఒకటి కిడ్నీ ఆరోగ్యం. ఎందుకంటే కిడ్నీ నిర్వర్తించే పని అలాంటిది. శరీరంలోని విష పదార్థాల్ని బయటకు పంపించే పని కిడ్నీలదే. అందుకే కిడ్నీ ఆరోగ్యం సదా చూసుకోవాలి.

శరీరంలోని విష పదార్థాల్ని తొలగించి బ్లేడర్‌కు పంపిస్తుంది కిడ్నీ. అక్కడి నుంచి మూత్రం ద్వారా ఆ విష పదార్థాలు బయటకు వచ్చేస్తాయి. కొన్ని అలవాట్లు కారణంగా కిడ్నీలో సమస్యలు ఏర్పడుతుంటాయి.

**ఆహారపు అలవాట్లు:** కిడ్నీ ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మీ ఆహారపు అలవాట్లు బాగుండాలి. కిడ్నీ ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్, స్వీట్స్ దూరంగా ఉండాలి. జంక్ ఫుడ్‌లో సోడియం అంటే ఉప్పు ఎక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీపై ప్రభావం చూపిస్తుంది. స్వీట్స్ ఎక్కువగా తినడం వల్ల స్థూలకాయం సమస్య తలెత్తుతుంది. ఫలితంగా బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. బ్లడ్ ప్రెషర్ సమస్య దీర్ఘకాలం ఉంటే..కిడ్నీపై ప్రభావం పడుతుంది.

**నీళ్ల తక్కువగా తాగే అలవాటు:** కిడ్నీ ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతిరోజూ నీళ్లు పుష్కలంగా తాగాలి. అధిక మోతాదులో నీళ్లు తాగడం వల్ల శరీరపు వ్యర్థ పదార్థాలు సులభంగా బయటకు వచ్చేస్తాయి. తక్కువ నీళ్లు తాగడం వల్ల కిడ్నీలపై దుష్ప్రభావం పడుతుంది. అంటే కిడ్నీల సామర్థ్యం తగ్గుతుంది.

**తక్కువ నిద్ర:** ఆరోగ్యం బాగుండాలంటే రోజుకు కనీసం 8 గంటలు మంచి సుఖమైన నిద్ర ఉండాలి. రోజూ తగిన నిద్ర లేకపోతే ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. నిద్ర సంబంధం నేరుగా కిడ్నీతో ఉంటుంది. నిద్ర తక్కువైతే..కిడ్నీ ఎక్కువ సేపు పనిచేయాల్సి ఉంటుంది. దాంతో కిడ్నీపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ప్రతిరోజూ సరిపడినంత నిద్ర అవసరం.

# ఇలాచీతో అధిక రక్తపోటు, కేన్సర్, బ్లడ్ షుగర్ సమస్యలకు చెక్



ఇలాచీ అనేది ఓ విభిన్నమైన రుచిని కలిగి ఉంటుంది. కాస్త తీపిగా కాస్త ఘాటుగా ఉంటుంది. ఇలాచీ లేకుండా గరం మసాలా అనేది ఊహించలేం. అదే సమయంలో ఇలాచీతో ఆరోగ్య ప్రయోజనాలు కూడా అధికం. ఇలాచీతో చాలా వ్యాధుల్నించి ఉపశమనం పొందవచ్చు.

ఇలాచీ. ప్రతి భారతీయుడి ఇంట్లో తప్పకుండా లభించే గరం మసాలా దినుసుల్లో ఒకటి. ప్రతిరోజూ ఇలాచీ తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, విటమిన్ సి, మినరల్స్, ఐరన్, కాల్షియం వంటి పోషక పదార్థాలతో నిత్యం ఎదుర్కొనే వివిధ రకాల వ్యాధుల్నించి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు వంటి గంభీరమైన సమస్యల్ని కూడా ఇట్టే తగ్గిస్తుంది.

**ఇలాచీతో కలిగే ప్రయోజనాలు:** రక్తపోటు తగ్గించడంలో ఇలాచీ తినడం వల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. రోజూ 3 గ్రాముల ఇలాచీ క్రమం తప్పకుండా తీసుకుంటే..బ్లడ్ ప్రెషర్ నియంత్రణలో వచ్చేస్తుంది. రక్తపోటును నివారించడంలో ఇలాచీ అద్భుతంగా పనిచేస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుపర్చడంలో..** ఇలాచీ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సమస్య దూరమౌతుంది. దాంతోపాటు అల్సర్ సమస్యల్ని కూడా తగ్గిస్తుంది. ఇలాచీ నీళ్ల క్రమం తప్పకుండా నిర్ణీత పద్ధతిలో తీసుకుంటే జీర్ణక్రియ సంబంధిత సమస్యలు దూరమౌతాయి. ఈ క్రమంలో మలబద్ధకం సమస్య కూడా తగ్గిపోతుంది.

**స్వెల్లింగ్ నియంత్రణ:** ఇలాచీలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. శరీరంలో మజిల్స్ స్వెల్లింగ్ సమస్యకు ఇలాచీ అద్భుతమైన చికిత్సగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మజిల్స్ డ్యామేజ్ కాకుండా దోహదపడతాయి.

**మధుమేహం నియంత్రణ:** ఇలాచీ రోజూ తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇలాచీని పౌడర్ రూపంలో చేసుకుని కూడా తీసుకోవచ్చు. రోజూ ఉదయం పరగడుపున తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి.

# ఆంధ్రప్రదేశ్ కు ఒక్కటే రాజధాని

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ కు ఒక్కటే రాజధాని అని కేంద్రప్రభుత్వం పేర్కొంది. రాజ్యసభ సాక్షిగా కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం వెల్లడించింది. రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు ఇచ్చామని కేంద్రం వెల్లడించింది. ఏపీ కి నూతన రాజధాని నిర్మాణానికి నిధులు ఇచ్చామనే తప్ప.. రాజధానులకు కాదని కేంద్రమంత్రి పంకజ్‌చౌదరి చెప్పలేదు. ఏపీ విభజన చట్టం హామీల అమలు, అందిస్తున్న సాయంపై ఎంపీ కనకమేడల ప్రశ్నకు కేంద్రమంత్రి పంకజ్‌చౌదరి లిఖితపూర్వక జవాబు ఇచ్చారు. విభజన చట్టంలోని నిబంధనలు, నీతి ఆయోగ్ సిఫార్సుల ప్రకారమే ఏపీకి ఆర్థికసాయం అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# స్వచ్ఛక్యాంపస్‌లో భాగమైన విద్యార్థులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయలో స్వచ్ఛభారత్ స్ఫూర్తితో స్వచ్ఛ క్యాంపస్ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం నిర్వహించారు. ఏయూకు అనుబంధంగా పనిచేస్తున్న 8 కళాశలల నుంచి 300 మంది జాతీయ సేవా పథకం విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో పేరుకుపోయిన వ్యర్థాలను ఏరివేసారు. సుమారు 5వేల కేజీల వ్యర్థాలను సేకరించి ఏయూ పారిశుధ్య విభాగానికి అందజేశారు. స్వచ్ఛ క్యాంపస్ కార్యక్రమంలో భాగస్వాములైన విద్యార్థులను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల భాగస్వామ్యంతో క్యాంపస్‌ను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఏయూ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, డాక్టర్ ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు కళారూపాలను భావితరాలకు అందించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితులలో మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వివిధ కళారూపాలను కూడా భావితరాలకు అందించాలని పర్యాటక, సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖా మాత్యులు శ్రీమతి ఆర్.కె.రోజా అన్నారు. మంగళవారం స్థానిక సిరిపురం వద్దగల ఉడా చిల్డ్రన్ థియేటర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న స్వర్ణోత్సవ సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, అనేక సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. అదే విదంగా కళాకారులందరు ఒకే కుటుంబంగా మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు కొన్ని కళారూపాలు చాలా అరుదుగా ఉంటాయని, వాటిని నేడు ప్రదర్శించడం ద్వారా భావితరాల వారు తెలిసికోగలిగారని అన్నారు. నాలుగు జోన్లలలో పోటీల నిర్వహణలో భాగంగా తిరుపతి, గుంటూరు, రాజమండ్రిలలో కళాకారుల జోనల్ స్థాయి పోటీలను పూర్తి చేసుకొని నేటి నుంచి మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంలో ఉన్న కళాకారులు ఈ పోటీలలో పాల్గొనాలన్నారు. తెలుగు భాషా, తెలుగు కల్చర్ ను మనమందరం కాపాడు కోవలసిన భాద్యత ఉందన్నారు.

ఈ సందర్భంగా పులి వేషాలు, తప్పెడు గుళ్ళ, ధింసా నృత్యం, జానపద గీతాలు, కోలాటం, ఏకపాత్రాభినయం, కూచిపూడి, భరతనాట్యం, బుర్రకథ తదితర కళాప్రదర్శలను ఆమె తిలకించారు. అంతేకాక విజయనగరం జిల్లా కాంచన బృందం వారితో కలిసి ధింసా నృత్యంలో పాల్గొన్నారు. అనంతరం కళాకారులకు సర్టిఫికెట్లను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి చైర్ పర్సన్ శ్రీమతి వంగపండు ఉష, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆర్.మల్లిఖార్జున రావు, పెద్ద సంఖ్యలో కళాకారులు పాల్గొన్నారు.

# కళాకారుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అన్ని రంగాల వారికి ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు కూడా చేయూతనిచ్చే దిశగా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కళాకారులు కోరారు. ఇందులో భాగంగా నాలుగేళ్లుగా పెండిం గ్లో ఉన్న కళాకారుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలను కోరుతూ విశాఖ జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జునరావుకు కళాకారులు మంగళవారం నాడు ఒక మెమొరాండంను అందజేశారు . జగనన్న సాంస్కృతిక సంబరాలు పేరిట విశాఖలోని ఉడా చిల్డ్రన్ థియేటర్లో జరుగుతున్న కళాకారుల పోటీల లో భాగంగా నగరానికి వచ్చిన మల్లికార్జున రావు గారికి పలువురు ప్రభుత్వ పథకాల ప్రచార కళాకారులు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. 2018 -19 సంవత్సరాలలో అప్పటి ప్రభుత్వ హయాంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలైన జన్మభూమి, గ్రామదర్శిని వంటి అంశాలపై ప్రచారం నిమిత్తం అప్పటి సంస్కృతిక పర్యాటక శాఖ అధికారుల ఆదేశాల మేరకు విశాఖ జిల్లాలో సుమారు 49 కళాబృందాలు దాదాపు ఆరు నెలల పాటు జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు వివిధ కళారూపాల ద్వారా నిర్వహించారు. ఈ మేరకు రెండు మూడు నెలల బిల్లులు మాత్రమే అప్పట్లో మంజూరు చేశారు. .ఆ తర్వాత ఏళ్లు గడుస్తున్న మిగిలిన బకాయిలను కళాకారులకు చెల్లించలేదు. ఇదే విషయమై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని కళాకారులు దశలవారీగా సంస్కృతిక శాఖ వారికి, సంబంధిత మంత్రివర్యులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు .కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా కళాకారులకు మొండిచేయి ఎదురైంది ఈ నేపథ్యంలో పలుమార్లు కళాకారులు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించినప్పటికీ ఫలితం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇప్పుడు ఈ జగనన్న సాంస్కృతిక సంబరాలు నిర్వహించడాన్ని కళాకారులు కొంతమంది వ్యతిరేకిస్తున్నారు. తమ బిల్లులు మంజూరు చేయకుండా కొత్త కళాకారుల ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అని నిరసన తెలియజేస్తూ, పెండింగ్లో ఉన్న తమ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని అధికారులను, మంత్రివర్యులను, రాష్ట్ర ముఖ్యమంత్రిని వారు కోరుతున్నారు .విశాఖ జిల్లాకు సంబంధించి సుమారు 33 లక్షల రూపాయల వరకు బిల్లులు రావాల్సి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ప్రకాష్ రావు ఎస్.జే.కల్చరల్ ఆర్ట్స్ ఆర్గనైజర్ ఎం శివజ్యోతి, విశాఖ రత్న ఆర్గనైజర్ మల్లికా నర్సీపట్నం నుంచి కళాబృందాల లీడర్లు వెంకటేశ్వరరావు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న బాలాజీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగ వర్ధంతి వేడుకలు



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): ఈ నెల 26వ తేదీన జరగబోయే స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ 34 వర్ధంతి సభకు సంబంధించి గోడపత్రిక ఆవిష్కరణ ఉదయం హెటల్ మేఘాలయలో మాజీ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి గోడ పత్రిక ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 26 జరగబోయే వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సభను అందరూ పాల్గొని పార్టీలకు అతీతంగా అందరూ కలిసి వంగవీటి మోహన రంగ కు నివాళులర్పించి కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

కార్యక్రమంలో రాధా రంగ రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదే బాలాజీ మాట్లాడుతూ రాధ రంగా రాయల్ అసోసియేషన్ ఒక కాపు కులము సంబంధించినది కాదని ఇందులో కాపు శెట్టిబలిజ ఎస్సీ ఎస్టీ తదితరు కులాలు కూడా ఆర్గనైజేషన్లు ఉన్నాయని అలాగే కొంతమంది నాయకులు కాపులలో ఐక్యత లేదని కాపులను చిన్నచూపు చూస్తున్నారని వారందరికీ తెలియజేయాలని ఈ బహిరంగ సభ యొక్క ఉద్దేశమని ఇప్పటివరకు ఎలాగా జరిగినది జరిగింది ఇక రానున్న తరాల వారికైనా కాపులంతా ఒక తాటిపై తేవాలని ఉద్దేశమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ ఎస్ వి ఆదినారాయణ రావు, డాక్టర్ దయ తిరుమలరావు, రామ్ జోగి, గత కీర్తి రామకృష్ణ తదితరు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్లు జాబితాలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఈ విషయమై విచారణ జరిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం బయలుదేరి ముసాయిదా జాబితా లో అవకతవకులు, అనర్హులకు ఓటు కల్పించడంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నవంబర్ 23 వ తేదీన విడుదల చేసినటువంటి ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ముసాయిదా ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి కి రెండు అంతకంటే ఎక్కువ అనర్హులకు ఓటు హక్కు కల్పించారని తక్షణమే విచారణ చేసి అనర్హులు రెండు మూడేసి ఉన్నవారుని జాబితా నుంచి తొలగించాలని పేర్లు మారిపోయిన వారివి సరి చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రతి విషయంలోనూ అధికార దుర్వినియోగం చేస్తూ అడ్డదారిలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గొట్టెక్కాలని ఎన్నికల కమిషన్ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సహకరిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుందని ఒక్క విశాఖ జిల్లాలోనే వేల సంఖ్యలో అవకతవకలు ఓటర్ లిస్ట్ ముసాయిదా స్పష్టం చేస్తుందని ఎన్నికలు పారదర్శకంగా జరిగే విధంగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని, ఓటర్ లిస్ట్ పై తక్షణమే విచారణకు జ్యుడీషియల్ విచారణ జరిపించాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, బత్తుల తాతగారు మాడుగుల నియోజవర్గం ఇన్చార్జ్ పి వి జి కుమార్, , గాడు చిన్న కుమార్ లక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజాన రమేష్ కుమార్,స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ సురే సతీష్, బిపిఎన్ నాయుడు మల్ల శివన్నారాయణ,విల్లూరి రమణబాబు, మల్ల గణేష్, అక్కిరెడ్డి రమణబాబు, బుద్ధ భువనేశ్వర్,జామిరాజు, విల్లూరి సత్తిబాబు,కుప్పిలి జగన్మోహన్ అండ్ బోయిన శేషు,కాండ్రేగుల సత్యనారాయణ,బుద్ధ విశ్వనాథం, పిలా శ్యామ్ , కొణతాల బాల పొలిమేర నాయుడు,కోరుబిల్లి మహాలక్ష్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓట్లు పై ఎన్నికల అధికారి స్పందించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియలో విపరీతంగా బోగస్ ఓట్లు నమోదయ్యాయనీ, వాటిని గుర్తించి తొలగిం చాలని సీపీఐఅనకాపల్లి పట్టణ సహాయ కార్యదర్శి కోన. లక్ష్మణ మంగళవారం డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన. శేఖర్ తో కలిసి విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధన ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో ఆరేళ్లుగా పని చేయడంతోపాటు పీఎఫ్ పొంది ఉంటేనే ఓటుకు అర్హత ఉంటుందన్నారు. దానికి విరుద్ధంగా కేవలం డిగ్రీ సర్టిఫికెట్ ఉన్న వారిని ప్రైవేటు టీచరుగా చెబుతూ, ఓటరుగా నమోదు చేయించారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు చెందిన టీచర్ల ఓట్లు భారీగా నమోదవ్వడంతో ఉపాధ్యాయ వర్గాలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వివరించారు. ప్రైవేటు వ్యక్తులు టీచర్లనే పేరుతో ఓటర్లుగా నమోదు కావడం, దీనికి జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా ప్రామాణికతలను విస్మరించి, వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. అధికార పార్టీ అభ్యర్థుల గెలుపు కోసమే ఈ బోగస్ వ్యవహారమంతా జరుగుతున్నట్లు తెలుస్తోందనీ, ఈ బోగస్ ఓట్లు ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి స్థానాలకు కళంకంగా మారిందన్నారు. బోగస్ ఓటర్ల నమోదు భారీగా జరిగిందని ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం విచారకరమని తెలిపారు. ఇప్పటికైనా బోగస్ ఓటర్ల నమోదుపై ప్రధాన ఎన్నికల అధికారి స్పందించాలని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

# భూ ఆక్రమణలను ప్రభుత్వం అడ్డుకోవాలి

అనకాపల్లి జిల్లాలో అధికారపార్టీకి చెందిన నేత దాడి జయవీర్ భూ ఆక్రమణలు ప్రభుత్వం తక్షణమే అడ్డుకోవాలని జై అనకాపల్లి సేన అధ్యక్షులు కొనతాల సీతారామ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంగా అనకాపల్లి మారిన తరువాత ఎక్కడ విలువైన భూములు ఉండే అక్కడ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్వయంగా తాను అనకాపల్లిలో శంకర్ థియేటర్ వెనుక, హిమశేఖర్ స్కూలు ముందు దక్షిణంలోని సర్వే నెంబరు 50/13 లో కొనుగోలు చేసి 2018లో రిజిష్టర్ చేయించుకున్న భూమి 3920 గజాల భూమిని ఇపుడు అధికారపార్టీనేతలు కబ్జా చేశారన్నారు. దీనిపై తాను ముఖ్యమంత్రి కార్యాలయాలనికి ఫిర్యాదు చేసినట్టు మీడియాకి విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నారు. కర్రి బ్రహ్మానందం అనే వ్యక్తి దగ్గర నుంచి తనబావమరిది రామచంద్రరావు కొనుగోలు చేశారని.ఆయన దగ్గర నుంచి తాముకొనుగోలు చేసుకున్నామని..నేటికీ మా పేర్లుతోనే రిజిస్ట్రార్ కార్యాలయంలోని ఆన్ లైన్ లో విరాలు చూపిస్తున్నాయని మీడియాకి విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఇపుడు ఎవరివ వద్దనైతే తాము ఈ భూములు కొనుగోలు చేశామో అదే వ్యక్తిని అధికారపార్టీనేతలు ప్రలోభాలకు గురిచేసి.. రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు తారుమారు చేస్తున్నారన్నారు.

తమ భూముల్లోని బోర్డులను పీకేసి..ఆక్రమించుకున్నవారి బోర్డులు పెట్టారని ఆరోపించారు. ప్రభుత్వం తప్పుడు పనులకు, భూ కబ్జాలకు పాల్పడే వారు ఎలాంటి వారైనా కఠిన చర్యలు చర్యలు తీసుకుంటుందనే సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటనపై నమ్మకంతోనే ఇపుడు తాను తనభూమి అన్యాక్రాంతం అయిన విషయాన్ని ఫిర్యాదు చేశానన్నారు. త్వరలోనే తన భూమి వివరాలు, రికార్డులు ఎవరెవరు తప్పుడు డాక్యుమెంట్లుతో తారుమారు చేశారో వారి వివరాలతో ముఖ్యమంత్రిని కలవనున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే ఇదే విషయమై జిల్లా రిజిస్ట్రార్, మరియు కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్టు మీడియాకి విడుదల చేసిన ప్రకటనలోతెలియజేశారు. తనకు న్యాయం జరిగే వరకూ పోరాట సాగిస్తానని తెలియజేశారు. అనకాపల్లి జిల్లాలో ఎరికైనా విలువైన భూములుంటే తక్షనమే నిర్మాణాలు చేసుకోవాలని లేదంటే..అధికారపార్టీ నేతల కంట్లో పడితే రాత్రికి రాత్రే ఆ భముల రికార్డులు మారిపోయే ప్రమాదం వుందని కొణతాల సీతారామం హెచ్చరించారు. ప్రభుత్వం అధికారపార్టీనేత భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోతే న్యాయపరంగా పోరాటం చేసేందుకు వెనుకాడేది లేదన్నారు.

## విజయవాడకు సైకిల్ పై యాత్ర



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు విశాఖపట్నం నుండి విజయవాడకు సైకిల్ పై యాత్ర చేపట్టారు. స్థానిక తోటగరువు ప్రాంతానికి చెందిన గురు భవాని పీతల పైడి రాజు ఆధ్వర్యంలో ఎనిమిది మంది భవాని మాలలు ధరించి 41 రోజులు అమ్మవారి దీక్ష పూర్తిచేసుకుని విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు సైకిల్ పై యాత్రను ప్రారంభించారు. నాలుగు రోజులు పాటు సాగే ఈ సైకిల్ యాత్ర గత పది సంవత్సరాలుగా ప్రతి ఏడాది సైకిల్ పై ప్రయాణించి అమ్మవారి సన్నిధికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుంటామని గురు భవాని పీతల పైడిరాజు తెలిపారు.

# 14 నుండి 84 వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్టానికి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యక్రమంపై కోట్నివీధి కళ్యాణ మండపంలో అనకాపల్లి జోన్ 84 వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈనెల 14వ తేదీ నుండి ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం పై ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీచేస్తూ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలని సమావేశములో తీర్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాలాపు మోహన్ సిరసపల్లి సన్యాసిరావు, కోట్ని రాంబాబు తలారి లక్ష్మీ ప్రసాద్ కసిరెడ్డి సత్యనారాయణ బోయన మురళి, సూరారపు గిరి వానపల్లి బాబురావు, దానబోయిన నీలకంఠరావు మామిడి రాధాకృష్ణ, శిరసుపల్లి సత్తిబాబు శ్రీకాకుళం గణపతి, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు ఎంపీ సత్యవతి నివాళులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పార్లమెంట్ ను కాపాడిన అమర వీరులకు అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి శెట్టి వెంకట సత్యవతి గారు మంగళవారం నివాళులు అర్పించారు. 2001 డిసెంబర్ 13 న పార్లమెంట్ లో ఉగ్రవాద దాడి జరగ్గ ఆ దాడి లో ప్రతిఘటించిన వారిలో కొందరు సైనికులు అశువుల పాలయ్యారు . ఈ సందర్భంగా వారి త్యాగానికి ప్రతీకగా నివాళులర్పించారు.ఈ రోజు పార్లమెంట్ ఆవరణలో అమరవీరుల స్థూపానికి పుష్పాలతో అంజలి ఘటించారు. దేశం కోసం త్యాగం చేసినారు ఎప్పటికీ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు.

# సమాజ అభివృద్ధికి విద్యాసంస్థల తోడ్పాటు ఎంతో అవసరం

## అట్టహాసంగా వైబ్రెంట్ డైట్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ సంస్థను ఏర్పాటు చేసిందని దీని ద్వారా విద్యాసంస్థల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి విద్యన అభ్యసించే విద్యార్థులను మరింతగా రాణించేందుకు కృషి చేయడం జరుగుతుందనీ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ అన్నారు. స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవాలు లో భాగంగా రెండో రోజు వైబ్రెంట్ డైట్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమంలో రామ్ కమార్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్యా సంస్థల తోడ్పాటు కూడా ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణ పాటిస్తూ కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని ఆయన విద్యార్థులకు సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ జనరల్ మేనేజర్(ప్రాజెక్ట్) కేవీ రావు మాట్లాడుతూ డైట్ కళాశాల మంచి వాతావరణం, ఎంతో పరిశుభ్రతతో ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, ఇటువంటి ప్రశాంత వాతా వరణం కలిగిన కళాశాలలో విద్యనభ్యసిస్తే భవిష్యల్లో విద్యార్థులందరూ ఉన్నతమైన స్థానానికి చేరుకోవచ్చన్నారు. అలాగే ఇంజనీరింగ్ అంటే చాలా మందికి తెలియదని, ఈ ప్రపంచంలో అన్నిరంగాలు ఇంజనీరింగ్ కు ముడిపడి ఉన్నాయన్నారు. ఇంజనీరింగ్ అనేది లేకుంటే ఈ ప్రపంచంలో జీవితమే ఉండదని, ఏ దేశం అభివృద్ధి చెందే అవకాశంలేదన్నారు. అటువంటి ఇంజనీరింగ్ ను నాలుగేళ్లపాటు శ్రద్ధగా చదివితే మీకు తిరుగుండదని కేవీ రావు విద్యార్థులకు సూచించారు. డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ముందుగా మీ లక్ష్యాలను ఎంపిక చేసుకొని దానికి అనుగుణంగా మీరు చదివే దానిని ఎంచుకొని కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఇండియాలో మంచిగా చదివిన వారికి విదేశాలలో ఎంతో క్రేజ్ ఉందని, దానిని మీరంతా సద్వినియోగం చేసుకోవాలని రత్నాకర్ ఆకాంక్షించారు. అలాగే ఇంజనీరింగ్ విద్య యొక్క ప్రాముఖ్యతన, ప్రాధాన్యతను టెక్ మహీంద్ర డెలివరీ హెడ్ కొల్లూరురవిచంద్ర విద్యార్థులకు వివరించారు. అనంతరం ముఖ్యఅతిథులను రత్నాకర్ శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. అలాగే మెరిట్ విద్యార్థులకు సిల్వర్ మెడల్స్, ప్లేస్మెంట్ పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను ముఖ్యఅతిథుల చేతులమీదుగా సత్కరించారు. డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జీవీఎంసీ కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కరరావు, పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ చల్లా నర్సింహం, వైస్ ప్రిన్సిపల్ వైకుంఠరావు, అడ్మినిస్ట్రేషన్ డీన్ కె. ఈశ్వరరావు, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాడు నేడు పనులను వేగవంతం చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చేపట్టిన రెండో దశ నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. కృతికా శుక్లా.. విద్య, సమగ్ర శిక్ష, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా తదితర శాఖల ఇంజనీరింగ్ అధికారులతో కలిసి అన్ని మండలాల ఎంఈవోలు, ఫీల్డ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మనబడి- నాడు నేడు రెండో దశ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సరఫరా వ్యవస్థల ఏర్పాటు తదితర పనులు మంజూరు చేయం జరిగిందని.. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున త్వరితగతిన పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మేరకు సిమెంట్, ఇసుక క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా జిల్లాస్థాయి ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరిం చాలన్నారు. మండల స్థాయిలో ఎంఈవోలు, పంచాయతీరాజ్, సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణ పనులకు సంబంధించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు పనుల్లో పురోగతి చూపించాలన్నారు. పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా సమావేశంలో డ్రాపౌట్లు, మధ్యాహ్న భోజనం పథకంపైనా చర్చించారు. డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంఈఈవోలు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌ఛార్జ్ డీఈవో ఆర్‌జే డానియల్ రాజు, ఏపీడబ్ల్యూఐడీసీ ఎస్ఈ కె.లక్ష్మణరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, వివిధ మండలాల ఎంఈవోలు, వివిధ శాఖల ఫీల్డ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోండ్ల చిరంజీవి అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో ఆ పార్టీ ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పెదబరడ. తాజంగి. అన్నవరం. చింతపల్లి. తమ్మెంగుల. చౌడుపల్లి. బెన్నవరం చేతులతో పాటు బొంగూడ, కిన్నెర్ల తదితర గ్రామాలలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన ఆయన పార్టీ శ్రేణులను బూత్ కమిటీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణం ప్రతిష్టాత్మకమైన దృఢ సంకల్పంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియ పరిచేందుకు బూత్ స్థాయి కమిటీల నిర్మాణం ఎంతో దోహద పడుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ లో వైకాపాకు ప్రత్యామ్నాయంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దీనికి ఉదాహరణ గా గుజరాత్ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోనంగి బాలయ్య పడాల్, కదుళ్ళ శ్రీనివాసరావు, సాగిన బాలకృష్ణ, వరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల మానసికోల్లాసానికి సెలవులు అమలు చేయాల్సిందే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వివిధ రకాల విద్యా ఒత్తిడిలను అధిగమించి వారాంతంలో వారి మోముల్లో మానసిక ఉల్లాసం నింపాలన్న ఏకైక ధ్యేయంతో ప్రభుత్వం అమలు చేస్తున్న నెలలో రెండో శనివారంతో పాటు ప్రతీ ఆదివారం సెలవులను రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలలు,కళాశాలల్లో అమలు చేయాల్సిందేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం అన్నారు.

ఈ సెలవులు అమలులో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు చేపడుతున్న చర్యలపై సభ్యులు సీతారాం ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ.ఆర్,సత్యన్నారాయణ, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ,చైల్డ్ లైన్ జిల్లా కో.ఆర్డినేటర్ డేవిడ్ రాజు,ఇతర శాఖల అధికారుల సమన్వయంతో మంగళవారం సిరిపురం జంక్షన్ లో నారాయణ తదితర కళాశాలలను సందర్శించారు.

అక్కడి విద్యార్థులు,కళాశాల ప్రతినిధులతో భేటీ అయ్యారు,ఈ సెలవులతో పాటు అన్ని పండగ సెలవులు ఎంతవరకు అమలు చేస్తున్నది అడిగి తెలుసుకున్నారు.

అనంతరం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో శనివారం సెలవుతో పాటు ప్రతీ ఆదివారం సెలవులను అమలు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు వివిధ బాలల హక్కుల సంఘాలు,ప్రజా సంఘాలు, తల్లిదండ్రులు,విద్యావేత్తలు,చైల్డ్ సైకియాట్రిస్ట్ లు,పిల్లల సైకాలజిస్టులు కోకొల్లలుగా లేఖలు,సూచనలు ఫిర్యాదులు అందజేస్తున్నారని అన్నారు,అలాగే వివిధ నివేదికలను పరిశీలనలోకి తీసుకుంటున్న ఎస్సిపిసిఆర్ బాలల హక్కుల పరిరక్షణలో భాగమైన శత శాతం మానసిక ఉల్లాసానికి తోడ్పాటులో భాగంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సెలవులు అమలుకు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు,ప్రత్యేక మినహాయింపులు ఏ స్కూలు,కళాశాలల యాజమాన్యాలుకు ఉండబోవని అన్నారు,ప్రభుత్వ ఆదేశాలు పాటించాల్సిందేనని అన్నారు,కమిషన్ అధికారులు,వివిధ శాఖలు ప్రతీ వారం తనిఖీలు చేపట్టాలని సూచించారు,ఆదేశాలు పాటించని స్కూళ్లు,కళాశాలల వివరాలు తక్షణమే కమిషన్ కు సమర్పించాలని,వాటిపై తనదైన శైలిలో పరిశీలించి కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో అనుమతులు రద్దుతో పాటు శాఖ పరమైన చర్యలకు సిఫారసు చేయనున్నట్టు తెలిపారు.

ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ.ఆర్.సత్యన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు,ఇంటర్మీడియట్ బోర్డు ఉత్తర్వులు,ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ప్రతీ ఆదివారం,రెండో శనివారం సెలవులు,పండగ సెలవులు అమలు పర్చాల్సిందే నని అన్నారు,నిత్యం వీటి అమలు తీరు తెన్నులను పరిశీలించేందుకు తనిఖీ బృందాలను నియమించినట్టు తెలిపారు,ఫిర్యాదులు అందితే ఆయా కళాశాలల గుర్తింపు రద్దుకు త్వరితగతిన ఆదేశాలు జారీచేయనున్నట్టు తెలిపారు.

ఈ పర్యటనలో వార్డ్ సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శి జి.శ్రీదేవి,సంక్షేమ కార్యదర్శి పి.వెంకట కుమారి,చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కొ.కన్వీనర్ పి.శేఖర్,నగర కన్వీనర్ కె.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో రోడ్డున పడ్డ కుటుంబానికి తాము బాసటగా ఉంటామని బొడ్డేపల్లి రఘు హామీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం బిలాల్ కాలనీ కొండవాలు ప్రాంతంలో ఇటీవలే ప్రమాదవశాత్తు పూరి ఇల్లు దగ్ధమై అందులో ఒక యువతి సజీవదహనం అయిన ఘటన చాలా దురదృష్టకరమని జనసేన పార్టీ స్టేట్ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని పరిశీలించివారు బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రఘు మాట్లాడుతూ సంఘటన జరిగిన సమయంలో శ్రీకాకుళం లో ఉండటం వలన రాలేకపోయమన్నారు. జరిగిన సంఘటన తమ పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. అగ్ని ప్రమాదంతో కుటుంబ సభ్యురాలికి పోగొట్టుకుని ఇల్లు లేక రోడ్డున పడ్డ అ కుటుంబానికి తాము బాసటగా నిలిచేందుకు నిర్ణయించుకున్నామన్నారు. అందులో భాగంగానే 10రోజుల్లో అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా ధ్వంసమైన ఇంటి స్థలంలో కొత్త ఇంటిని నిర్మించి ఇస్తామని జనసేన తరపున బొడ్డేపల్లి రఘు హామీ ఇచ్చారు. అంతే కాకా వీర మహిళలు ఇతర సామాగ్రి ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు.ఇప్పటికే వారికి నిత్యావసర వస్తువులు అందజేయడమైనదని పేర్కొన్నారు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన వారిలో జనసేన పార్టీ వీర మహిళలు, కిరణ్ ప్రసాద్ యడ్లపల్లి కల ప్రియాంక బరాటం, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ ఔషధాల ప్రమాణాల నియంత్రణకు చర్యలు


**న్యూఢిల్లీ:** ఆయుర్వేద ఔషధాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఫుడ్ స్టాండర్డ్స్ అండ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనల మేరకు తయారైనట్లు సర్టిపై చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నదో తెలపాలని మంగళవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాలలో వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి ఆయుష్ శాఖ మంత్రిని ప్రశ్నించారు. 2025 నాటికి ఆయుష్ ఔషధాల ఎగుమతులను 23 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆయుర్వేద ఔషధాలు ప్రభావశీలంగా, ఇతరత్రా సమస్యలు తలెత్తకుండా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా నియంత్రించి వాటిని సర్టిపై చేసేందుకు ఎలాంటి పరిశోధనలు, అధ్యయనాలు జరుపుతున్నదో వివరించాలని కూడా ఆయన కోరారు.

ఈ ప్రశ్నలకు ఆయుష్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ మహేంద్రబాయ్ జవాబిస్తూ ఆయుష్ ఔషధాలను జీఎంపీ (గుడ్ మాన్యుఫాక్చరింగ్ సర్టిఫికెట్) నిర్దేశించిన ప్రమాణాల మేరకే తయారు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు బయో మెడికల్ ప్రాడక్ట్‌గా సర్టిఫికెట్ పొందాల్సి కూడా ఉంటుందని తెలిపారు. ఆయుర్వేద ఉత్పాదనలు ఆయుష్ ప్రీమియం మార్క్ పొందడానికి క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ సైతం అవసరం ఉంటుందని చెప్పారు. ఆయుష్ ఔషధాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసేందుకు థర్డ్ పార్టీ సర్వేల ద్వారా వాటి నాణ్యతను పరీక్షించడం జరుగుతుందని చెప్పారు.

# మూడేళ్లలో ఏపీ లో నిర్మించింది 5 ఇళ్లు మాత్రమే

**న్యూఢిల్లీ:** ఏపీ లో మూడేళ్లలో నిర్మించింది 5 ఇళ్లు మాత్రమేనన్న కేంద్రం పేర్కొంది. లోక్‌సభ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. 2019 నుంచి మూడేళ్లలో పీఎంఏవై పథకం కింద ఏపీలో 5 ఇళ్లు మాత్రమే నిర్మించినట్లు కేంద్రం తెలిపింది. పీఎంఏవై కింద ఆయా రాష్ట్రాల్లో నిర్మించిన ఇళ్ల వివరాలపై లోక్‌సభలో సభ్యుల ప్రశ్నకు కేంద్రమంత్రి నిరంజన్‌జ్యోతి సమాధానం ఇచ్చారు. ఏపీకి 2016 నుంచి 1,82,632 ఇళ్లను కేటాయించామని కేంద్రం పేర్కొంది.

2016 నుంచి ఏపీలో 46,726 ఇళ్ల నిర్మాణం జరిగిందని కేంద్రం తెలిపింది. గత మూడేళ్లలో కేవలం 5 ఇళ్లు మాత్రమే నిర్మించారని కేంద్రం తెలిపింది. మిగతా 46,721 ఇళ్లు టీడీపీ హయాంలోనే నిర్మించినవేనని కేంద్రం పేర్కొంది.



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.